www.vishalabharati.com
epaper.vishalabharati.com

మంగళవారం,
20 జూన్ 2023, హైదరాబాద్
సంపుటి: 1, సంచిక: 240

# విశాల భారతి

తెలుగు దినపత్రిక



## షర్మిల వైఎస్సార్ తెలంగాణ పొత్తా? విలీనమా ?

కేంద్ర కాంగ్రెస్ విలీనం?రాష్ట్ర కాంగ్రెస్ పొత్తు అంటున్నారు?

ఎటు తేల్చుకులేని షర్మిల?

పార్టీని విలీనం చేస్తే షర్మిలకు లాభమా? నష్టమా?

పొత్తు కాంగ్రెస్‌కు కలిసివస్తుందా?

పొంగులేటి కథనే షర్మిలాకు వర్తిస్తుందా?

**విశాలభారతి స్టేట్ బ్యూరో :** తండ్రి వాసత్వాన్ని పునికిపుచ్చుకుని రాజకీయాల్లో విచ్చిన వైఎస్సార్ షర్మిలా పార్టీని విలీనం చేసేందుకు అడుగులు వేస్తుందని వార్తలు వినిపిస్తున్నాయి. రాజన్న రాజ్యం రావాలి ప్రజలు సుఖశాంతులతో జీవించాలని ఆమె మొదటి నుండి ప్రజలకు చెప్పుతూ వచ్చిన విషయం అందరికి తెలిసిందే కాగా ఇప్పుడు ఆ పార్టీ నిలుస్తుందా లేక మరో పార్టీలో విలీనం కానుందా అన్న ప్రశ్న అందరిలో మెదులుతోంది?
వైఎస్సార్ షర్మిల.. దివంగత నేత ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రి వైఎస్సార్ ముద్దుల కూతురు. తండ్రి చాటు కూతురు. ఏనాడు రాజకీయాల్లోగానీ , ప్రజల మధ్యలోగానీ నిలువలేదు.కానీ వైఎస్సార్ హఠాత్మరనం తర్వాత నాన్న రాజకీయ వారసత్వాన్ని కొనసాగించింది. తన అన్న జగన్ మోహన్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నుండి బయటకు వచ్చి మిగతా 2లో



# తెలంగాణలో సీన్ రివర్స్

## బీఆర్ఎస్‌కు చెమటలు పట్టిస్తున్న కాంగ్రెస్

### కర్నాటక విజయం తర్వాత కాంగ్రెస్ దూకుడు

### ఒక్కతాటిపైకి వచ్చి వ్యూహాలు రచిస్తున్న సీనియర్లు

### చాపకింద నీరులా ఆపరేషన్ ఆకర్ష్

### కాంగ్రెస్ లోకి పెద్దఎత్తున బీఆర్ఎస్, బీజేపి అసంతృప్తులు

### బీఆర్ఎస్ కు చెక్ పెట్టే బలమైన నేతలను వెతికే పనిలో కాంగ్రెస్

**కాంగ్రెస్ నేతల్లో జోష్**

కర్ణాటక ఎన్నికల ఫలితాలు తెలంగాణ రాజకీయ సమీకరణలను మార్చేసిందనడంలో సందేహం లేదు. ముఖ్యంగా కాంగ్రెస్ నేతల్లో జోష్ పెంచింది. కర్ణాటక విజయం తర్వాత కాంగ్రెస్ సీనయర్ నేతలు ఒక్కతాటికిపైకి వచ్చినట్లు కనిపిస్తుంది. అదే ఊపుతో ఎలాగైనా సరే ఇక్కడా కాంగ్రెస్ జెండాను పాతాలని అధిష్టానం భావిస్తోంది. ఇందుకోసం కోమటిరెడ్డి లాంటి పవర్ ఫుల్ నేతను రంగంలోకి దించేందుకు సన్నాహాలు చేస్తున్నట్లు సమాచారం. రాబోయే రోజుల్లో చిన్న అవకాశం వచ్చినా సరే సువర్ణావకాశంగా మలుచుకుని సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ నేతలు ఆలోచనగా ఉందన్నట్టు తెలుస్తోంది.

**వారే మొదటి టార్గెట్**

కాంగ్రెస్ 'ఆపరేషన్ ఆకర్ష్'.. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలలో ఉన్న అసంతృప్త ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, టికెట్లు దక్కే అవకాశం లేదని అంచనాలో ఉ న్నవారిని టార్గెట్ చేస్తోంది. ఇప్పటికే సగానికిపైగా నియోజకవర్గాల్లో ఓ క్లారిటీ వచ్చినట్టు తెలుస్తోంది. పార్టీ మనుగడకు అవసరమైతే తమ స్థానాలను వదిలేందుకు సీనియర్లు సిద్ధమైనట్లు కూడా సమాచారం. బీఆర్ఎస్ ఇంటెలిజెన్స్ బృందాలకు తెలియకుండా పీసీసీ తరఫున కొందరు నేతలు పనికానిచ్చేస్తున్నారు.

**విశాల భారతి స్టేట్ బ్యూరో :** తెలంగాణలో పొలిటికల్ సినిమా సడెన్ గా మారింది. పార్టీలు వ్యూహాలకు పదును పెడుతున్నాయి. మూడో సారి హ్యాట్రిక్ పక్కా అన్న భావనలో ఉన్న బీఆర్ఎస్ కు కాంగ్రెస్, బీజేపీలు చెమటలు పట్టిస్తున్నాయి. కర్నాటక ఎన్నికల్లో విజయం తర్వాత కాంగ్రెస్ దూకుడు పెంచింది. బీఆర్ఎస్ కూడా తన ప్రత్యర్థిగా కాంగ్రెస్ ను భావించి విమర్శలు చేస్తుంది. దాంతో రేవంత్ రెడ్డి గ్రాఫ్ ఒక్కసారిగా పెరిగింది. ఇక ఆయన సర్వేలలో గులాబీ పార్టీకి కాంగ్రెస్ గట్టిపోటీనిస్తుందని చెప్పారు. రేవంత్ దృష్టిలో బీజేపీకి తక్కువ మార్కులు వేశారు. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితి వేరేలా ఉంటుందనేని సూస్పష్టం.

**ఫలితం ఇస్తున్న ఆకర్ష్**

తెలంగాణ కాంగ్రెస్ చేపట్టిన 'ఆపరేషన్ ఆకర్ష్' విజయాన్నిస్తుంది. గులాబీ పార్టీ నుంచి బయటికొచ్చిన మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి, మాజీ మంత్రి జూపల్లి కృషారావులు కాంగ్రెస్‌లో చేరికకు ముహూర్తం ఫిక్స్ అయినట్టే. వీరితో పాటు ఎమ్మెల్సీ కూచుకుళ్ల దామోదర్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పుకోబోతున్నారు. ఇవన్నీ ఒక ఎత్తయితే అతి త్వరలోనే ఇంకా చాలా చేరికలు ఉంటాయని రేవంత్ చెబుతున్నారు. మూడో కంటికి తెలియకుండా కాంగ్రెస్ ఆపరేషన్ ఆకర్ష్ వేగంగా విస్తరిస్తోందని రాజకీయ పండితులు చెబుతున్నారు.

**ఆ జిల్లాలపై ప్రత్యేక ఫోకస్**

హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలతోపాటు వరంగల్, కరీంనగర్, వరంగల్ జిల్లాలలో కాంగ్రెస్ పార్టీ చాలా బలహీనంగా ఉంది. కొన్ని స్థానాల్లో అయితే కాంగ్రెస్‌కు విజయాన్ని అందించే బలమైన అభ్యర్థులే లేనట్టు కనిపిస్తోంది. ఇలాంటి స్థానాల్లో స్థానికంగా బలమైన నేతలను వెతికే పనిలో కాంగ్రెస్ నేతలు పడ్డారు. వచ్చే ఎన్నికల్లో పక్కా టికెట్ అంటూ వారిని పార్టీలో చేర్చుకునేందుకు సిద్ధమవుతున్నారు. ముఖ్యమైన నాయకుల వెంట వచ్చే క్యాడర్ కు కూడా సముచిత స్థానం ఇస్తామని, అధికారంలోకి రాగానే ప్రాధాన్యత ఉండే పదవులు ఇస్తామని హామీలిచ్చి మరీ పార్టీలోకి ఆహ్వానిస్తున్నారట.

**రాబోయే రోజుల్లో పెద్దఎత్తున చేరికలు**

బీఆర్ఎస్ నుంచి టికెట్ వచ్చే అవకాశం లేని సిట్టింగ్‌లతోపాటు ఎవరైనా అసంతృప్తితో ఉన్నారని తెలిసినా చాలు నిమిషాల్లో కాంగ్రెస్ పెద్దలు.. ఆ నేతల ఇంటి ముందు వాలిపోతున్నారట. ఈ చేరికల వ్యవహారంలో రేవంత్ రెడ్డితోపాటు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కీలక పాత్ర పోషిస్తున్నారు. ఎన్నికల ముందు ఇతర పార్టీలకు చెందిన పెద్ద తలకాయలు పార్టీలో చేరతారని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారు. ఏ రేంజ్‌లో చేరికలు ఉంటాయో రాబోయే రోజుల్లో చూడాల్సిందే.



## నేషనల్ హైవే 65ను 6 లేన్లుగా మార్చండి

- 17 బ్లాక్ స్పాట్ లలో మరమ్మతు చేయండి
- కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కోరిన ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి
- సానుకూలంగా స్పందించిన కేంద్ర మంత్రి

**విశాలభారతి - హైదరాబాద్:** నేషనల్ హైవే 65 ను 6 లేన్లుగా మార్చాలని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని కోరిన ఎంపీ కోమటిరెడ్డి వెంకటరెడ్డి కోరారు. ఈ రోడ్డుపై ఉన్న బ్లాక్ స్పాట్లలో వేగంగా మ-రమ్మతులు చేయాలని విజ్ఞప్తి చేశారు. సోమవారం ఢిల్లీలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీని.. ఎంపీ కలిశారు. ఈ సందర్భంగా పలు విజ్ఞప్తులు చేశారు. అనంతరం వెంకటరెడ్డి మీడియాతో మాట్లాడుతూ.. భువనగిరి పార్లమెంటరీ నియోజకవర్గ సమస్యలపై చర్చించినట్టు చెప్పారు. తాను చెప్పిన విషయాలను కేంద్రమంత్రి సావదానంగా విన్నారన్నారు. జాతీయ రహదారి 65పై వాహనాల రద్దీ బాగా పెరిగిందన్నారు. దానివల్ల నిత్యం ఎక్కడో ఒకచోట ప్రమాదాలు జరుగు తున్నాయని గుర్తుచేశారు.

## సర్కారు, జీహెచ్ఎంసీకి హైకోర్టు నోటీసులు

2లో



మోడీ అమెరికా పర్యటనకు

## సర్వం సిద్ధం

- స్వాగతం పలికేందుకు ప్రవాస భారతీయులు ప్రత్యేక ఏర్పాట్లు
- 22న జో బైడెన్‌తో ద్వైపాక్షిక చర్చలు
- భారత్-ఆమెరికా స్నేహ సంబంధాలపై వాషింగ్టన్‌లో ప్రత్యేక ప్రదర్శనలు

2లో

## పాలమూరు ఎత్తిపోతలను కాంగ్రెస్ నేతలే అడ్డుకున్నారు

- మళ్లీ పనులు చేయలేదంటూ విమర్శలు చేస్తున్నారు
- తుమ్మలూరు బహిరంగ సభలో సీఎం కేసీఆర్ ధ్వజం
- దశాబ్ది వేడుకలలో భాగంగా ఘనంగా హరితోత్సవం కార్యక్రమం



**హైదరాబాద్ స్టేట్ బ్యూరో :** రాష్ట్రంలో మ-రోసారి బీఆర్ఎస్ సర్కారే అధికారంలోకి వస్తుందని.. ఆ విషయంలో ఎలాంటి సందే హం లేదని సీఎం కేసీఆర్ పునరుద్ఘాటించారు. దశాబ్ది వేడుకలలో భాగంగా సోమవారం రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం తుమ్మలూరులో నిర్వహించిన హరితోత్సవంలో సీఎం కేసీఆర్ పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడిన కేసీఆర్..ప్రతిపక్షాలపై తీవ్ర మిగతా 2లో

## రైతులకు తెలంగాణ సర్కార్ గుడ్‌న్యూస్

- ఈనెల 26 నుంచి రైతుబంధు నిధులు విడుదల
- త్వరలో పోడు రైతులకూ రైతుబంధు




**విశాలభారతి స్టేట్ బ్యూరో:** అన్నదాతలకు తెలంగాణ ప్రభుత్వం శుభవార్త చెప్పింది. జూన్ 26 నుంచి అర్హులైన రైతుల ఖాతాల్లో రైతుబంధు నిధులను జమ చేయనున్నట్లు రాష్ట్ర సర్కార్ వెల్లడించింది. నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమచేయాలని నిర్ణయించింది. అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారిని సీఎం కేసీఆర్ మిగతా 2లో



## మగతనం ఉండాలంటే మీసాలు ఉండాలా?

- కొండా మురళికి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి స్ట్రాంగ్ కౌంటర్
- మంత్రి కేటీఆర్ అటుఇటు కానివాడన్న వ్యాఖ్యలపై ఫైర్
- కుక్కలా అరవడం మానేయాలని హెచ్చరిక
- అనుచితంగా మాట్లాడితే ప్రజలే ఉరికించి కొడతారని వార్నింగ్

2లో

# షర్మిల వైఎస్సార్ తెలంగాణ పొత్తా? విలీనమా ?

మొదటి పేజీ తరువాయి

వైఎస్సార్ కాంగ్రెస్ తో ప్రజల్లో నిలిచారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో చురుగా పాల్గొని అన్నను సీఎం చేసిన ఘనత షర్మిలకు దక్కింది. ఎన్నికల ముందు షర్మిల అన్ని వదిలిన భాణం అని పేరుతెచ్చుకున్నారు. ఆతర్వాత అన్న జగన్మోహన్ రెడ్డి ఏపీ ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన తర్వాత తాను అత్తగారి ఇంటికి చేరుకుంది. ఆతర్వాత కొద్దిరోజులు రాజకీయాలకు ప్రజలకు దూరంగా ఉంటు వచ్చింది.కానీ తెలంగాణ రాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాలన పై అసంతృప్తిగా ఉన్న ఆమే రాజకియాల్లో కి రావాలని నిర్మించుకుంది, వైఎస్సార్ తెలంగామ పార్టీ పేరుతో ప్రజల మద్యకు వచ్చింది. దీనితో తెలంగాణ రాష్ట్రం లో షర్మిల పార్టీ ప్రస్థానం మొదలైంది.

రాష్ట్రం లో విద్యార్థుల సమస్యలు పరిష్కారం చేయడంలో సీఎం కేసీఆర్ పూర్తిగా వైఫల్యం చెందారని ధర్నా చౌక్ లో నిరసన ధర్నాలు చేపట్టిన విద్యార్థుల పక్షాన నిలిచారు. ఒకటి రెండు రెజులుగా కాదు ఏకంగా మూడు రోజుల పాటు ధర్నా చేసిన షర్మిల విద్యార్థులకు కాలేజీ ఫీ చెల్లించాలని ప్రభుత్వం పై ఒత్తడి తీసుకువచ్చారు.

వైఎస్సారు సీఎం గా పనిచేసి నరోజుల్లో ప్రజలకు అందించిన 108 సేవలు, 104 సేవలు తిరిగి పునరుద్దరించాలని గొంతెత్తిన ఘనత కూడా షర్మిలాకె దక్కింది.

ప్రజా సమస్యల పై రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర చేసిన తొలి మహిళగా షర్మిల చరిత్రలో నిలిచారు. ధబ్బు హోదాను పక్కన పెట్టి ప్రజా సమస్యలను తీర్చేందుకు తాను ముందు వరుస లో ఉన్నా అని నిరూపించారు. పాదయాత్రలో ఎన్ని ఇక్కట్లు, సమస్యలు వచ్చినా వాటిని ఒంటిచేత్తో ఎదుర్కొని ముందుకు సాగారు. యాత్రా సమయమం లో ఆమేకు సాక్షాత్తు వైఎస్సార్ ధైర్యం నూరిపోసిందాని అందరు నివ్వపోయారు? ఒక వైపు కేసులు మరో వైపు దాడులు ఇలా ఏకకాలం లో రెండు సవాళ్లను ఎదుర్కొన్నారు. ప్రభుత్వం సహకారం లేకపోయినా నేరుగా హైకోర్టుకు వెల్లి తన పాదయాత్రను కొనసాగించిన ఆడ పడుచుగా పేరుతెచ్చుకున్నారు.

ప్రజాక్షేత్రం లోనే తేల్చుకుందాం అని సవాలు విరిసారు షర్మిల. తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లో మార్పులు తీసుకురావాలని రాజకీయాల్లోకి వచ్చినట్లు ఆమె స్పష్టం చేశారు. ప్రత్యేకంగా కాళేశ్వరం ప్రాజెక్టు లో అవినీతి జరిగిందని నేరుగా ఢిల్లీకి వెల్లి కేంద్రానికి లేఖ రూపం లో పిర్యాధు చేశారు. అటువంటి ధైర్యవంతురాలు అని చెప్పకతప్పదు.

కర్ణాకట ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధించిన వెంటనే షర్మిల స్పందించారు. కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ ను నేరుగా కలిశారు. ఆయన పుట్టిన రోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ గెలుపుతో సంతోషాన్ని పంచుకున్నారు. డీకే శివకుమార్ నేతృత్వం లోనే షర్మిల తన పార్టీని కాంగ్రెస్ పార్టీలో విలీనం చేస్తున్నారు అని వార్తులు. ఆతర్వాత డీకే శివకుమార్ హైదారాబాద్ కు రావడం టీపీసీసీ, షర్మిల, పొంగులేటి తో చర్చించినట్లు సమాచారం.కాగా షర్మిల పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేయాలని సూంచిచారా లేక ఆమె నిర్ణయమా అన్నిది తెలియాల్సి ఉంది. డికే నే షర్మిల ప్రియాంక ల మద్య వారధిగా పనిచేశారని వార్తలు వినిఫిస్తున్నాయి. కాంగ్రెస్ పార్టీ నేతలే షర్మిలతో చర్చించారని పార్టీలో విలీనం చేయాలని సూచించినట్లు సమాచారం.కానీ పొత్తు పెట్టుకుంటే సుమారు 40 సీట్ల లో పోటీ చేసే అవకాశం ఇవ్వాలని షర్మిల డిమాండ్ చేసినట్లు తెలుస్తుంది.కానీ అందుకు కాంగ్రెస్ ఒప్పుకోలేదు, పార్టీని విలీనం చేస్తే షర్మిల తోపాటు తన అభ్యర్థులకు న్యాయం జరుగనుందా అన్నిది పెద్ద ప్రశ్న.వీటన్నింటిని తేల్చుకోకుండా పార్టీని విలీనం చేయడం అంత సువులు కాదు.కానీ ఢిల్లీ కాంగ్రెస్ పెద్దలు షర్మిలకు ఎటువంటి హామీలు ఇచ్చారు ఏ మేరకు న్యాయం చేస్తారు అన్నిది ఎవ్వరికి తెలియదు.

కాంగ్రెస్ పార్టీ లో విలీనం చేస్తే షర్మిలకు రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పోస్టు ఏమైనా దక్కుతుందా? రాజకియాల నుండి దూరంగా ఉండాలని షర్మిల తన పార్టీని కాంగ్రెస్ పార్టీల విలీనం చేస్తుందా అన్న ప్రశ్న కూడా తెరమీదకు వచ్చింది. ఇన్నాళ్లు ప్రజల మద్య లో ఉన్న ఆమే పార్టీ విలీనం చేసేందుకు బలమైన కారణం ఏమైనా ఉందా అంటే ఖర్చులు తప్పా తనకు ఎటువంటి భారం లేదు.రాజకీయ వారసురాలు పక్కరాష్ట్రంలో అన్న ముఖ్యమంత్రి ఈ రెండు కలిసి వచ్చే అంశాలు కాగా తల్ల విజయమ్మ కూడా షర్మిలకు పెద్ద దిక్కు రాజకీయాల్లో ఎప్పటికప్పుడు సపోర్టుచేస్తు వస్తుంది. ఇన్ని అంశాలు కలిసి వస్తున్న నేపథ్యం లో షర్మిల పార్టీని విలీనం చేయడం కష్టమని తెప్పక తప్పదు..

ఖమ్మం మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీలో చేరుతారని చెప్పినా ఈ నాటికి పార్టీలో చేరలేదు. పైగా కాంగ్రెస్ లో చేరేందుకు మెండుగా అవకాశాలు ఉన్నాయి. డీకే శివకుమార్ తో కూడా తాను చర్చించిటన్లు సమాచారం. ఆతర్వాతనే కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు పొంగులేటి క్లూ ఇచ్చారు. ఈనేల 25న కాంగ్రెస్ పార్టీలో చేరుతారని వినికిడి.ఇప్పుడు పొంగులేటి కాంగ్రెస్ లోచేరుతారా లేదా అన్న ప్రశ్న కూడా ప్రజలమదిలో ఉంది.

ఇటు షర్మిల పార్టీ విలీనం కూడా అంతులేని కథగా నిలుస్తుందా లేక విలీనం చేసి పులిస్టాప్ పెట్టనుందా వేచి చూడాల్సి ఉంది. తెలంగాణ రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ లో విలీనం చేసేందుకు ఎక్కుడు అవకాశాలు ఉన్నట్లు సమాచారం. కానీ విలీనం అంత సులువు కాదని గతంలో షర్మిల స్వయంగా చెప్పింది.వైఎస్సార్ తెలంగాణ పార్టితో కలిసి ఎన్నికల భరిలీ నిలిచే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తుంది.కానీ కాంగ్రెస్ కేంద్ర పెద్దలు మాత్రం షర్మిల పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేయాల్సి కోరుతున్నారు.కానీ రాష్ట్ర కాంగ్రెస్ నేతలు మాత్రం పొత్తు కే పరిమితం అంటున్నారు. ఇంతకీ షర్మిల తన పార్టీని కాంగ్రెస్ లో విలీనం చేస్తుందా లేక ఎన్నికల కోసం పొత్తు పెట్టుకుంటుందా అన్నది మాత్రం తేలాల్సి ఉంది.



## రైతులకు తెలంగాణ సర్కార్ గుడ్‌న్యూస్

మొదటి పేజీ తరువాయి

ఆదేశించారు. ఎప్పటిలాగానే వరుస క్రమంలో అన్నదాతాల ఖాతాల్లో రైతుబంధు నిధులను ప్రభుత్వం జమ చేయనుంది. తక్కువ విస్తీర్ణం ఉన్న వారితో ప్రారంభించి రైతులకు పంట పెట్టుబడి సాయాన్ని వారి బ్యాంకుల ఖాతాల్లో జమ చేయనున్నారు.

పోడు రైతులకూ రైతుబంధు..

త్వరలో పోడు భూములకు పట్టాలు పంపిణీ చేయాలని సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. పట్టాల పంపిణీ అనంతరం పోడు రైతులకూ రైతుబంధు సాయం అందేలా చర్యలు చేపట్టాలని అధికారులను సీఎం కేసీఆర్ ఆదేశించారు. ఈసారి పోడు రైతులకూ రైతుబంధు ఇవ్వాలని సీఎం నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు ఆర్థికశాఖ మంత్రి హరీశ్రావు, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావుకు సీఎం అదేశాలు జారీ చేశారు. ఈ సీజన్లో పంట పెట్టుబడి సాయం కింద రైతులకు 7500 కోట్ల రూపాయలకు పైగా సాయం అందించనున్నారు. పోడు పట్టాల పంపిణీ అనంతరం సాయం మొత్తం పెరగనుంది.

## పాదరక్షలకు నాణ్యత తప్పనిసరి

**న్యూఢిల్లీ, జూన్ 19:** వచ్చేనెల 1 నుంచి పాదరక్షలకు నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరి కానున్నాయి. చైనా తదితర దేశాల నుంచి భారత్‌లోకి దిగుమతి అవుతున్న నాసిరకం, తక్కువ నాణ్యత కలిగిన పాదరక్షలకు చెక్ పెట్టేందుకే ఈ కఠిన ప్రమాణాలను తీసుకువస్తున్నట్టు బ్యూరో ఆఫ్ ఇండియన్ స్టాండర్డ్స్ (బీఐఎస్) డైరెక్టర్ జనరల్ ప్రమోద్ కుమార్ తివారీ ఇక్కడ మీడియాకు తెలిపారు.

# మగతనం ఉండాలంటే మీసాలు ఉండాలా?

**విశాలభారతి - వరంగల్ :** మంత్రి కేటీఆర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మాజీ ఎమ్మెల్యే కొండా మురళిపై ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సీరియస్ అయ్యారు. కేటీఆర్ అటు ఇటు కాదు కాబట్టే మీసాలు రావని...అందుకే తన మీసాల మీద కామెంట్ చేసాడని మురళి సంచలన వ్యాఖ్యలు చేసారు. ఈ వ్యాఖ్యలపై ధర్మారెడ్డి స్పందిస్తూ మాట్లాడితే మగతనం అనేవాళ్లు ఎలా నిరూపించుకోవాలో కూడా చెప్పాలన్నారు. మగతనం ఉండాలంటే మీసాలు ఉండాలా? అని ప్రశ్నించారు. కొండా మురళి కుక్కలా అరవడం మానేయాలని ధర్మారెడ్డి హెచ్చరించారు. కొండా మురళి, సురేఖ దంపతులతో పాటు వారి బిడ్డ కూడా పద్ధతి లేకుండా మాట్లాడుతోంది... అసలు వాళ్ళ భాష ఏమిటంటూ ఎమ్మెల్యే ధర్మారెడ్డి మండిపడ్డారు. గౌరవప్రదమైన పదవుల్లో వున్నవారిని పట్టుకుని ఇష్టమొచ్చినట్లు దుర్భాషలాడటం తగదని... సంస్కారం లేకుండా వ్యవహరించకూడదని హెచ్చరించారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ లపై మరోసారి అనుచితంగా మాట్లాడితే ప్రజలే కొండా మురళిని ఉరికించి కొడతారని ధర్మారెడ్డి హెచ్చరించారు. రాజకీయంగా అవకాశాలిచ్చిన వారినే బూతులు తిట్టేరకం కొండా దంపతులని చల్లా ధర్మారెడ్డి అన్నారు. కాంగ్రెస్ లోంచి బయటకు వెళ్లేటపుడు సోనియా గాంధీని, ఆ తర్వాత వైసిపిని వీడేటపుడు వైఎస్ జగన్‌ను, బీఆర్ఎస్‌ను వీడగానే కేసీఆర్‌ను తిట్టారని..రేపు రేవంత్ రెడ్డిని కూడా తిడతారని అన్నారు. అందర్నీ తిట్టే కొండా మురళి ముందు భాష మార్చుకోవాలన్నారు. కేసీఆర్, కేటీఆర్‌ల కాలిగోటికి కూడా కొండా ఫ్యామిలీ పనికిరారు..ఇకపై ఇష్టమొచ్చినట్లు మాట్లాడితే తాను నోరు తెరవాల్సి వస్తుందని ధర్మారెడ్డి హెచ్చరించారు. అన్నిపార్టీలు కొండా దంపతులను దూరంపెట్టిన సమయంలో కేసీఆర్ పార్టీలో చేర్చుకుని రాజకీయ పునర్జన్ ఇచ్చారని..అలాంటి నాయకున్ని పట్టుకుని అవాకులు చవాకులు పేలుతున్నారని ధర్మారెడ్డి అన్నారు. అసలు వరంగల్ అభివృద్ధిలో కొండా మురళి పాత్ర ఏమిటీ? వారు ఏం చేసి అన్ని ఆస్తులు కూడబెట్టారు? అని నిలదీసారు. తాను పెద్ద గూండాను, హంతకుడినని మురళి ఒప్పుకుంటున్నారని..దమ్ముంటే పరకాలకు వచ్చి తనపై పోటీ చేసి గెలువాలని సవాల్ విసిరారు. కొండా మురళి చేసిన పనులకు ఆ దేవుడు తప్పకుండా శిక్ష వేస్తాడని ధర్మారెడ్డి అన్నారు. చేయని పనులకు కూడా బిల్లులు క్లెయిమ్ చేసుకున్న మోసగాడు కొండా అని ధర్మారెడ్డి ఆరోపించారు. అందర్నీ అక్కున చేర్చుకోవాలని కేసీఆర్ భావించి కొండా దంపతులకు రాజకీయ భిక్ష పెట్టారని..అయినా వారు ఆ గౌరవాన్ని నిలుపుకోలేకపోయారని ఎమ్మెల్యే ధర్మారెడ్డి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

# పాలమూరు ఎత్తిపోతలను కాంగ్రెస్ నేతలే అడ్డుకున్నారు

మొదటి పేజీ తరువాయి

ఆరోపణలు చేశారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేసి ఆ ప్రాంత ప్రజలకు నీళ్లు అందించే బాధ్యత తనదేనని ముఖ్యమంత్రి కేసీఆర్ అన్నారు. ప్రాజెక్టు పనులు 25 శాతం పూర్తయ్యాయన్న సీఎం.. మరో 3, 4 నెలల్లో కాలువల తవ్వకాలు మొదలవుతాయని తెలిపారు.

**కాంగ్రెస్ నేతలే అడ్డుకున్నారు....**

పాలమూరు రంగారెడ్డి పనులు అడ్డుకున్న కాంగ్రెస్ నేతలే.. పనులు చేయలేదంటూ విమర్శలు చేస్తున్నారని సీఎం కేసీఆర్ మండిపడ్డారు. ఎవరెన్ని అవరోధాలు సృష్టించినా ప్రజలకు మంచి జరిగే విషయంలో వెనక్కి తగ్గేది లేదని కేసీఆర్ స్పష్టం చేశారు. ఈ ప్రాజెక్టు తన హయాంలోనే పూర్తవుతుందన్నారు. కృష్ణానది జలాలతోనే పంచాయతీ ఉందని, గోదావరి జలాలతో ఎలాంటి పంచాయతీ లేదని సీఎం అన్నారు. అవసరమైన పక్షంలో హిమాయత్ సాగర్, ఉస్మాన్ సాగర్లోకి గోదావరి జలాలను తీసుకొచ్చి లిఫ్ట్ ద్వారా మహేశ్వరం, ఇబ్రహీంపట్నం నియోజకవర్గాలకు నీళ్లు అందివ్వనున్నట్లు కేసీఆర్ వెల్లడించారు.

**సీఎం సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష...**

రుతుపవనాలు ఆలస్యం అవుతున్న నేపథ్యంలో వానాకాలం పంట సాగునీటి సరఫరాకు ముందస్తు చర్యల కోసం మంత్రులు, ప్రజాప్రతినిధులు, నీటిపారుదలశాఖ అధికారులతో సీఎం కేసీఆర్ సచివాలయంలో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. జలాశయాల్లో ప్రస్తుత నీటి నిల్వలు, మిషన్ భగీరథ అవసరాలను సీఎం ఆరా తీశారు. వాతావరణ శాఖ అంచనాల మేరకు జూలై మొదటి వారం వరకు వర్షాభావ పరిస్థితులు నెలకొని ఉంటాయన్న హెచ్చరికల నేపథ్యంలో తాగునీటి కోసం ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని సీఎం కేసీఆర్ సూచించారు. వర్షాభావ పరిస్థితుల రోజుల్లో సాగునీటి కోసం నీటిని విడుదలకు కొద్ది రోజుల పాటు విరామం ఇవ్వాలని అధికారులను ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదేశించారు. జూలై మొదటి వారంలో వర్షపాతం, జలాశయాల్లో నీటి నిల్వలు, తదితర అంశాలను సమీక్షించుకొని, పరిస్థితులకు అనుగుణంగా సముచిత నిర్ణయాలు తీసుకోవాలని తెలిపారు.

## మోసపూరిత ఖాతాల ప్రకటనపై బ్యాంకర్లకు ఎదురుదెబ్బ

### ఆర్బీఐ మాస్టర్ సర్క్యులర్లపై బాంబే హైకోర్టు స్టే

**ముంబై, జూన్ 19:** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) జారీ చేసిన మాస్టర్ సర్క్యులర్లపై బాంబే హైకోర్టు సోమవారం మధ్యంతర స్టే విధించింది. దీంతో ఎటువంటి విచారణ లేకుండానే ఇకపై బ్యాంకులు ఏ ఖాతానూ మోసపూరిత ఖాతా అని ప్రకటించకుండా అడ్డుకున్నట్లైంది. జెట్ ఎయిర్‌వేస్ మునుపటి ప్రమోటర్లు నరేశ్ గోయల్, ఆయన భార్య అనితా గోయల్‌సహా మరికొందరు దాఖలు చేసిన పిటిషన్లపై జస్టిస్ గౌతమ్ పటేల్, జస్టిస్ నీలా గోఖలేతో కూడిన డివిజన్ బెంచ్ విచారణ చేపట్టింది. ఈ క్రమంలోనే పైవిధంగా స్టే ఇచ్చింది. సెప్టెంబర్ 11దాకా ఇది వర్తిస్తుందన్నది. ఆర్బీఐ మాస్టర్ సర్క్యులర్లు అన్యాయంగా ఉన్నాయని, ఏ ప్రాతిపదికన రుణగ్రహీతల ఖాతాలను బ్యాంకులు మోసపూరిత ఖాతాలుగా తేల్చుతున్నాయని పిటిషనర్లు ప్రశ్నించారు. కాగా, సెప్టెంబర్ 7,8 తేదీల్లో ఈ కేసు మళ్లీ విచారణకు రానున్నది.

# సర్కారు, జీహెచ్ఎంసీకి హైకోర్టు నోటీసులు

- వార్డు కమిటీల ఏర్పాటుపై విచారణ
- ఎందుకు ఏర్పాటు చేయలేదో వివరాలు సమర్పించాలని ఆదేశం
- తదుపరి విచారణ ఆగస్టు 21కి వాయిదా



**విశాలభారతి స్టేట్ బ్యూరో :** గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో వార్డు కమిటీలు ఏర్పాటు చేయకుండా అధికారులతో వార్డు కార్యాలయాలు ఏర్పాటు చేయడం రాజ్యాంగానికి, జీహెచ్ఎంసీ చట్టానికి విరుద్ధమంటూ ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ హైకోర్టులో ప్రజా ప్రయోజన వ్యాజ్యం వేసింది. ఈ వ్యాజ్యంపై సీజే జస్టిస్ ఉజ్జల్ భూయాన్, జస్టిస్ ఎన్.తుకారాంజీ ధర్మాసనం విచారణ చేపట్టింది. గ్రేటర్ హైదరాబాద్‌లో వార్డు కమిటీలు ఎందుకు ఏర్పాటు చేయడం లేదో తెలపాలని ప్రభుత్వాన్ని, జీహెచ్ఎంసీని హైకోర్టు ఆదేశించింది. వార్డు స్థాయి పాలనతో ప్రజలను భాగస్వామ్యం చేసేలా ప్రతీ వార్డులో స్థానికులతో కమిటీ ఉండాలని రాజ్యాంగం, జీహెచ్ఎంసీ చట్టం నిర్దేశిస్తోందని పిటిషనర్ వాదించారు. వార్డు కమిటీలు ఏర్పాటు చేయకుండా.. అధికారులతో వార్డు కార్యాలయాలు ఏర్పాటు చేయడం తగదన్నారు. వాదనలు విన్న హైకోర్టు వార్డు కమిటీలు ఎందుకు ఏర్పాటు చేయడం లేదో వివరాలు సమర్పించాలని సీఎస్‌కు, పురపాలక శాఖ ముఖ్య కార్యదర్శికి, జీహెచ్ఎంసీ కమిషనర్‌కు నోటీసులు ఇచ్చిన హైకోర్టు విచారణ ఆగస్టు 21కి వాయిదా వేసింది. రాష్ట్ర వినియోగదారుల కమిషన్‌కు ప్రెసిడెంట్, సభ్యులను ఎప్పట్లోగా నియమిస్తారో తెలపాలని ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది.

# సర్కారీ సంస్థల గోస

కేంద్రంలోని నేటి పాలకుల అడ్డగోలు విధానాలు.. ఎందరో మేధావుల సంకల్పంతో స్థిరపడ్డ సర్కారీ కంపెనీల పునాదుల్ని పెకిలిస్తున్నాయన్న విమర్శలు అంతటా వినిపిస్తున్నాయిప్పుడు.

కుదిరితే అమ్ముకోవడం.. లేకపోతే దండుకోవడం.. ఇదీ కేంద్రంలోని నరేంద్ర మోదీ సర్కారు సంగతి. దేశంలోని ఎన్నో ప్రతిష్టాత్మక ప్రభుత్వ రంగ సంస్థల ఉనికి ఇప్పుడు ప్రమాదంలో పడింది. ప్రైవేటీకరణకు పెద్దపీట వేస్తూ కార్పొరేట్ల అడుగులకు మడుగులు ఒత్తుతున్న పాలకపక్షం.. అడ్డగోలు విధానాలతో జాతి సంపదను దోచేస్తున్నది. ఇప్పటికే ఎయిర్ ఇండియాను అమ్మేయగా.. మరికొన్ని కంపెనీలనూ అదే బాటలోకి తెస్తున్నది.

**ప్రమాదంలో 60 కంపెనీలు**

దాదాపు 60 ప్రభుత్వ రంగ సంస్థ (పీఎస్‌యూ)లను వీలుంటే అమ్మడమో.. లేకుంటే మూసేయడమో చేయాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇవన్నీ ఎరువులు, టెక్స్‌టైల్స్, రసాయనాలు, పెట్రోకెమికల్స్, ఔషధ, వాణిజ్య రంగాలకు చెందినవే. ప్రభుత్వ రంగ సంస్థలకు సంబంధించి మోదీ సర్కారు ఓ కొత్త విధానం తెచ్చింది. ఇందులో భాగంగానే వ్యూహాత్మకేతర రంగంలోని పీఎస్‌యూలను అమ్మడం లేదా మూసేయాలని చూస్తున్నది. దేశీయ వ్యూహాత్మకేతర రంగంలో సుమారు 175 పీఎస్‌యూలున్నాయి. వీటిలో 60 సంస్థలను గుర్తించి వాటిని వీలైనంత త్వరలో ప్రైవేట్ కంపెనీలకు విక్రయించాలని, అలా జరుగనిపక్షంలో మూసేయాలని కేంద్రం తీర్మానించింది.

**దేశంలో 270కిపైగా పీఎస్‌యూలు**

- మోదీ సర్కారు హయాంలో పీఎస్‌యూ వాటాల విక్రయం ద్వారా సమీకరించినది దాదాపు రూ.5 లక్షల కోట్లు
- 2014 నుంచి ఒక్క ప్రభుత్వ రంగ సంస్థనూ ఏర్పాటుచేయని కేంద్రం
- గడిచిన 9 ఏండ్లలో 23 ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ
- రోడ్డునపడ్డ 2.7 లక్షల మంది ఉద్యోగులు

**ఖజానాకు పీఎస్‌యూల కష్టార్జితం**

గత ఆర్థిక సంవత్సరానికి (2022-



23)గాను ప్రభుత్వ రంగ సంస్థ (పీఎస్‌యూ)ల నుంచి కేంద్ర ప్రభుత్వం రికార్డు స్థాయిలో డివిడెండ్‌ను పొందే అవకాశాలు కనిపిస్తున్నాయి. స్టాక్ మార్కెట్లలో నమోదైన 67 పీఎస్‌యూల నుంచి రూ.63,056 కోట్ల ఈక్విటీ డివిడెండ్‌ను కేంద్రం అందుకోవచ్చంటున్నారు. అంతకుముందు ఆర్థిక సంవత్సరం (2021-22)తో పోల్చితే ఇది 24.7 శాతం అధికం. నాడు రూ.50,583 కోట్ల డివిడెండ్ పీఎస్‌యూల నుంచి ఖజానాకు చేరింది. ఇక 2018-19లో రూ.29,049 కోట్లే రాగా, దీంతో పోల్చితే వస్తున్నది రెట్టింపునకుపైగా ఉంటుండటం గమనార్హం. నిజానికి 2022-23కుగాను కేంద్ర ప్రభుత్వానికి పీఎస్‌యూల నుంచి అందే డివిడెండ్ ఇంకా పెరగొచ్చన్న అంచనాలున్నాయి. గెయిల్, హిందుస్థాన్ కాపర్ తదితర ప్రభుత్వ రంగ కంపెనీలు ఇప్పటికీ తమ తుది ఈక్విటీ డివిడెండ్‌ను ప్రకటించలేదు. ప్రకటిస్తే రూ.63,056 కోట్ల కంటే చాలా ఎక్కువ మొత్తంలోనే డివిడెండ్ కేంద్ర ప్రభుత్వ ఖజానాకు చేరనున్నది. ఇక కేంద్రానికి డివిడెండ్‌లో ప్రభుత్వ రంగ బ్యాంకులు, ఆర్థిక సంస్థల వాటానే ఎక్కువగా తేలుతున్నది. గత ఆర్థిక సంవత్సరానికి దాదాపు రూ.18,000 కోట్లు రావచ్చని అంటున్నారు.

- 2022-23కుగాను కోల్ ఇండియా, ఓఎన్జీసీ, ఎన్టీపీసీ, పవర్‌గ్రిడ్ కార్ప్ వంటి పీఎస్‌యూల నుంచి కేంద్రానికి రూ.45వేల కోట్ల డివిడెండ్ వస్తుందని అంచనా
- గత ఆర్థిక సంవత్సరానికిగాను కేంద్ర ప్రభుత్వానికి పీఎస్‌యూలిచ్చే డివిడెండ్లలో కోల్ ఇండియాదే గరిష్ఠం. రూ.13,550.7 కోట్లుగా ఉంటున్నది
- ఓఎన్జీసీ నుంచి మొత్తం రూ.8,335 కోట్లు వస్తుండగా, ఎస్బీఐ ఇప్పటికే రూ.5,740 కోట్ల డివిడెండ్ చెల్లించింది



## మోడీ అమెరికా పర్యటనకు సర్వం సిద్ధం

**విశాలభారతి స్టేట్ బ్యూరో :** ప్రధాని నరేంద్ర మోడీ అమెరికా పర్యటనకు సర్వం సిద్ధమైంది. ఈనెల 20 నుంచి 25 వరకు మోడీ అమెరికా, ఈజిప్టులో పర్యటించనున్నారు. మంగళవారం అమెరికా బయలుదేరి వెళ్లనున్న మోడీ..ఈనెల 21న న్యూయార్క్‌లోని ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యాలయంలో.. అంతర్జాతీయ యోగా దినోత్సవాలకు నేతృత్వం వహిస్తారు. ఇందుకోసం ఇప్పటికే అక్కడ చురుగ్గా ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈనెల 21న ఉదయం 8 గంటల నుంచి 9 గంటల వరకు న్యూయార్క్‌లో జరిగే యోగా సెషన్‌లో.. ఐరాస ఉన్నతాధికారులు, పలు దేశాల రాయబారులు, దౌత్యవేత్తలు కూడా పాల్గొంటారు. అక్కడి నుంచి వాషింగ్టన్ వెళ్లనున్న ప్రధాని.. 22న అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌తో సమావేశమై ద్వైపాక్షిక చర్చలు జరుపుతారు. తర్వాత కాంగ్రెస్ ఉభయ సభలను ఉద్దేశించి మాట్లాడతారు. అదే రోజు సాయంత్రం.. బైడెన్ దంపతులు ఇచ్చే అధికారిక విందుకు మోడీ హాజరవుతారు. 23న అమెరికా ఉపాధ్యక్షురాలు కమలా హారిస్, విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ ఇచ్చే విందుకు హాజరుకానున్న ప్రధాని.. పలు కంపెనీల సీఈఓలు, వేర్వేరు రంగాల నిపుణులతో వాషింగ్టన్‌లో చర్చలు జరుపుతారు. ప్రవాస భారతీయులతోనూ ఆయన ముచ్చటిస్తారు.

**ప్రవాస భారతీయులు ప్రత్యేక ఏర్పాట్లు...**

ప్రధాని మోడీకి ఘన స్వాగతం పలికేందుకు అక్కడి ప్రవాస భారతీయులు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. భారత్-అమెరికా స్నేహ సంబంధాలను ప్రస్తావిస్తూ.. వాషింగ్టన్‌లో ప్రత్యేక ప్రదర్శనలు నిర్వహిస్తున్నారు. న్యూయార్క్, శాన్‌ఫ్రాన్సిస్కో, హ్యూస్టన్ సహా 20 నగరాల్లో.. ఐక్యతా ర్యాలీలు, ప్రదర్శనలు జరుగుతున్నాయి. మేరీలాండ్‌లో రాఘవేంద్ర అనే వ్యక్తి ప్రధాని మోడీపై తన అభిమానాన్ని ప్రత్యేకంగా చాటుకున్నారు. తన కారు నంబర్ ప్లేట్‌పై NMODI అని రాయించారు. ప్రధాని మోదీని ఆహ్వానించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.

# అర్వింద్‌ది అజ్ఞాన ప్రదర్శన

- పసుపుబోర్డు తేలేని అసమర్థతను ప్రభుత్వంపైకి నెట్టి...
- నిలువ చేసుకునే గోదాములులేకే గిట్టుబాటు ధర రాలేదన్న అర్వింద్.. మొన్నటి వరకు ఆరు వేలకు అమ్ముకున్నారని ఒప్పుకున్న ఎంపీ...
- రీజనల్ ఆఫీసు ఏర్పాటు చేసి ఏం చేశాడో..? పసుపు రైతులను మరోసారి మోసం చేసేలా మాటలు...



**నిజామాబాద్ బ్యూరో-విశాల భారతి.** ఇంకా తుకాలే వేసుకోలేదు..నాట్లు వేసుకుని ఎండిపోతున్నా యని కామెంట్..రివర్స్ పంపింగ్ వల్ల ఉపయోగం లేదంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలుకడ్తా పేరుతో స్కాం చేస్తుందని.. రైస్‌మిల్లర్ల దోపిడీని పరోక్షంగా ఒప్పుకు న్న అర్వింద్... ఈథనిల్ ఫ్యాక్టరీలు పెట్టొచ్చు కదా అని నిలదీసిన అర్వింద్... తను గతంలో ఏర్పాటు చేస్తానని ఇచ్చిన హామీ మరిచిన వైనం. అంకాపూ ర్‌లో అదో మీటింగు. అక్కడ అర్వింద్ ముఖ్య అతిథి. ఎర్రటి ఎండలో ఏం మాట్లాడాలో తెలియక చాలా తి కమకపడ్డాడు ఎంపీ అర్వింద్. పొంతన లేని స్పీచ్‌తో కొంత అయోమయ పడ్డాడు. కొన్ని విషయాలను లేవనెత్తి ప్రభుత్వాన్ని సెల్ఫ్ డెఫెన్స్‌లో పడేద్దామను కొ ని..తనకు తానే ఆత్మ సంరక్షణలో పడిపోయాడు. ఒక వేలు ప్రభుత్వాన్ని చూపుతూ విమర్శించే యత్నం చేసిన అర్వింద్‌కు మిగిలిన వేళ్లన్నీ తనలోని లోపాలనే ఎత్తి చూపాయనేది గ్రహించలేద కపోయాడు. కానీ వి న్నవారికి మాత్రం బాగా అర్థమయ్యింది. అదే అజ్ఞాన ప్రదర్శన... అవగాహన లేమి. ఇంకా ప్రసంగంలో పసలేదని గ్రహించి కవిత లిక్కర్ కేసు తెరపైకి తెచ్చి ఆలస్యమైనా కేసు జఠిలమవుతున్నదంటూ బీజేపీ శ్రేణులను ఉత్సాహపరిచే ప్రయత్నం చేసి ముగించే శాడు.

**అజ్ఞాన ప్రదర్శన-1**

అర్వింద్ మాట్లాడిన మాటల్లో పసుపు పంట గిట్టు బాటు ధర వచ్చింది. ఆశ్చర్యం. ఆయన నోట ఆమాట రావడం.. ఎందుకంటే మొన్నటి వరకు ఆరువేల క్వింటాళుకు రైతు తీవ్ర నష్టానికి పసుపును అమ్మేసు కున్నాడు. కానీ మొన్న మొన్న 8వేలకు క్వింటాలుకు అమ్ముకున్నాడు. కారణం మంచిరేటు వచ్చే వరకు దాన్ని నిలువ ఉంచుకున్నందుకని చెప్పుకొచ్చాడు. సరైన కోల్డ్ స్టోరేజీలు ఏర్పాటు చేస్తే ఇంకా మంచి రేటు వచ్చేది కదా అని ఓ వక్రభాష్యం చెప్పాడు. అం బాసిడర్ కన్నా గొప్పదైన టయోటా కారులాంటి స్కీం తెచ్చానని స్పైస్ పార్క్ తీసుకొచ్చానని,

ఓ రీజనల్ కార్యాలయం ఏర్పాటు చేసి చేతులు దులుపుకున్న అర్వింద్.. మరి రైతులు ఆరువేలకే క్వింటాలు అమ్ముకోవాల్సిన దుస్తితి ఎందుకొచ్చింది.. అంటే నువ్వు ఎంపీగా అయిన తర్వాత పెద్ద మార్పేమీ లేదా..? ఏం చేయలేకపోయావా..? పసుపు బోర్డు వల్ల ఉపయోగమేం లేదన్నావు.. సరే.. మరి పసుపు రైతులు నస్టానికి ఎందుకు అమ్ముకోవాల్సి వచ్చింది. మరోసారి పసుపు రైతులను మోసం చేసేందుకు నెపాన్ని ప్రభుత్వం మీద నెట్టాడన్నమాట. ఆర్మూర్, బాల్కొండ, నిజామాబాద్ రూరల్, జగిత్యాల,మె ట్‌పల్లి, కోరుట్ల తదితర ప్రాంతాల్లో మొత్తం 40 వేల ఎకరాల వరకు పసుపు పంట సాగయ్యేది. ఇప్పుడు గణనీయంగా దీని విస్తీర్ణం తగ్గుతూ వస్తోంది. కారణం ఏమిటి..? ఎకరాకు 70 వేల ఖర్చు వస్తుంది రైతుకు పెట్టుబడి కోసం.. 20 క్విం టాళ్ల వరకు దిగుబడి వస్తుంది. కనీసం పదివేలకు మించి క్వింటాలుకు ధర వస్తేనే నష్టం రానట్టు. పదిహేను వేలు వస్తే శ్రమకు తగిన ఫలితం లభిం చినట్టు. మరి మన ఎంపీ 8వేలు వచ్చింది అంటే పెద్ద లాభంగా చూస్తున్నాడు. ఇదీ ఆయనకున్న అవగాహన.

**అవగాహన రాహిత్య ప్రదర్శన-2**

వెయ్యి కోట్లు పెట్టి రివర్స్ పంపింగ్‌తో ఎస్సారె స్పీ నింపుతామన్నారు. ఏదీ..? అని నిలదీశాడు ఎంపీ. ఇంకా వానాకాలం సీజన్ చాలు కాలేదు. తుకాలూ వేసుకోలేదు. కానీ ఎంపీ మాత్రం నాట్లే వేసేశారు. అవి ఎండిపోతున్నాయన్నారు. అవసరమైన సమయానికి రివర్స్ పంపింగ్‌తో నీటి విడుదల చేసేందుకు అక్కడ అంతా సిద్ధంగా ఉంది. అర్వింద్ చెప్పినట్టు నాట్లు ఎండిపోయే దశే ఉంటే రైతులు రోడ్డెక్కి ఆందోళన చేయకపోతుండెనా..? కాళేశ్వరం ప్రాజెక్టే ఓ ఫేక్ అనే రీతిలో మాట్లాడి.. తన అవగాహన రాహిత్యాన్ని మరోమారు చాటుకున్నాడు అర్వింద్.

**అజ్ఞానంతో ఆగమాగం-3**

తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేసే విషయంలో కడ్తా పేరుదో ఐదు కిలోల చొప్పున రైతు నుంచి దోచుకుంటున్నది ప్రభుత్వం అని ఆరోపించాడు ఎంపీ. రైతు బంధు పేరుతో ఏడాదికి పదివేలిస్తూ.. కడ్తా పేరుతో పన్నెండు వేలు గుంజుకుం టున్నాడంటూ వేక్‌గా ఏదో అలా గాలికి మాటలనేశా డు. కానీ కడ్తా పేరుతో రైతులను దోచుకుంటుంది రైస్ మిల్లర్లు. ఆ వేదికపై రైస్‌మిల్లర్ల నాయకుడు మోహన్ రెడ్డే ఉన్నాడు. అతనే ఓ పెద్ద తిమింగళం. రైస్ మిల్లర్ల కు ప్రతినిధి. అతని సాక్షిగానే ప్రభుత్వం మీద నెపం నెట్టేశాడు. ఇక ఇథానిల్ ఫ్యాక్టరీలు పెట్టొచ్చు కదా.. ఈ తడిచిన, రంగు మారిన ధాన్యం పనికి వస్తుంది పెట్రోల్ ఉత్పత్తికి అన్నాడు. తనే ఓ సారి ఎంపీగా గెలిస్తే ఇథనీల్ ఫ్యాక్టరీ పెడతాననే హామీ ఇచ్చాడు. మరెందుకు పెట్టలేదో..?៖



## తెలంగాణలో విలసిల్లుతున్న హరితహారం

**బాల్కొండ - విశాలభారతి :** తెలంగాణ రాష్ట్ర ఆవి ర్భావ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా నియోజకవర్గం భీమ్‌గల్ మండలం,బాబాపూర్ గ్రామంలో బీఆర్ఎస్ నాయకులు హరితహారం కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నేడు ప్రపంచాన్ని వేధిస్తున్న అత్యంత ప్రధాన సమస్య అడవులు అంతరించడం.అడవులను కాపాడుకోకపోతే మానవాళి మనుగడకే ముప్పు అని శాస్త్రవేత్తలు ఎంత హెచ్చరించిన ప్రభుత్వాలు పెద్దగా పట్టించుకోవడం లేదన్నారు.మన ముఖ్యమంత్రి భవి ష్యత్తు తరాలను దృష్టిలో పెట్టుకొని హరితహారం ప్రణాళికను రూపొందించడం జరిగిందని అన్నా రు.ఈ తొమ్మిదేళ్లలో హరితహారం ఫలితాలు అబ్బు రపరిచేలా ఉన్నాయని తెలిపారు.201521 మధ్య 6.85% గ్రీనరీ పెరిగింది.రాష్ట్ర వ్యాప్తంగా నగరాల కు సమీపంలో కూడా 19 అర్బన్ ఫారెస్ట్ పార్కులు ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు.ఈ ఉద్యాన వనాల్లో నగరవాసులు ఆనందంగా తీరుతున్నారని తెలిపారు.అడవి వృద్ధి చెందిందంటే దాని ఆశ్రయం చేసుకుని జంతువులు,పక్షులు వివిధ జీవరాసులు వృద్ధి చెందుతాయని చెప్పారు.ప్రకృతి వైవిధ్యం తెలం గాణలో విలసిల్లుతున్నదనడానికి ఈ హరితహారమే నిదర్శనం అని అన్నారు. రాష్ట్రంలో ప్రతి గ్రామంలో నర్సరీలు ఏర్పాటు చేయడం,చెట్లను పరిరక్షించడాని కి అన్ని ఏర్పాట్లు చేయడం నీళ్లు పోసేందుకు ట్యాంక ర్లను కూడా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పురపాలక చట్టాలను కూడా సవరించి మొక్కలను పెట్టడం సంరక్షించేందుకు చట్టం చేశారు.10 శాతం గ్రీన్ బడ్జెట్ పెట్టడంతో పాటు మొక్కల పెంపకంలో నిర్లక్ష్యం వహిస్తే సర్పంచులు అధికారులపై చర్యలు తీసుకునేలా చట్ట సవరణ చేశారని పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో గ్రీన్ ఫండ్ ఏర్పాటు చేశారు.దేశంలో ఈ విధంగా చేసిన ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమే కాళే శ్వరం లాంటి ప్రాజెక్టులు ఎంతటి ఫలితాన్ని ఇస్తున్నా యో హరితహారం కూడా అదే స్థాయిలో ఫలితాన్ని ఇస్తున్నదని అన్నారు.ఏదైనా ప్రభుత్వ కార్యక్రమంగా నడిచే కన్నా ప్రజా ఉద్యమంగా సాగినప్పుడే విజయ వంతమవుతుందని తెలిపారు.తెలంగాణ సాధన ఉద్యమం నడిపిన ముఖ్యమంత్రి కేసీఆర్ కు ఇది బాగా తెలుసు అందుకని హరితహారం కార్యక్రమంలో ప్రజ లను పెద్ద ఎత్తున భాగస్వాములను చేశారు.దేశంలో అనేకమంది తమ పుట్టిన రోజు నాడు మొక్కలు నా టుతున్నారు.అనేక మంది తమ తమ వారు చనిపోతే వారి జ్ఞాపకార్థం ఒక మొక్క పెడుతున్నారు.పెళ్లి చేసుకున్న,పిల్లలను కన్నా మొక్కలు నాటడం ఒక సాంప్రదాయంగా మారిందని తెలిపారు.ఫంక్షన్లో బహుమతులుగా కూడా మొక్కలను ఇచ్చే సంస్కృతి వచ్చింది ఇది తెలంగాణ నుంచి మొదలైంది.హైదరా బాద్ అత్యధిక జీవవైవిద్యం గల నగరంగా గుర్తింపు పొందింది.ఇది సీఎం కేసీఆర్ కి లభించిన అవార్డుగా చెప్పుకోవచ్చు అని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో జడ్పిటిసి చౌట్ పల్లి రవి,టిఆ ర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు దొనకంటి నర్సయ్య, జడ్పి కోఆప్షన్ ఎం.ఎ మోయిాజ్,రైతుబంధు మండల అధ్యక్షుడు శర్మ నాయక్,విజిలెన్స్ అండ్ మానిటరిం గ్ కమిటీ సభ్యులు పసుల ముత్తేన్న,మాణిక్యాల శ్రీని వాస్,సర్పంచ్ అజీజ్,ఎంపీటీసీ సుర్జిల్, ఎంపీడీవో రాజేశ్వర్,ఎంపీఓ గంగ మోహన్, ఏపీవో నర్సయ్య, కార్యదర్శి ప్రశాంత్, పంచాయతీ సిబ్బంది శివ,అం గన్వాడీలు,ఆశ వర్కర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.




## రాష్ట్రంలోని యూనివర్సిటీలను ప్రక్షాళన చేయాలి.

**నిజామాబాద్ బ్యూరో- విశాల భారతి :** 0నిజాంబాద్ జిల్లా డిచ్పల్లి మండల కేంద్రంలో గల తెలంగాణ యూనివర్సిటీలో 2017 నుంచి జరిగిన అన్ని నియామకాలు, ఆర్థిక లావాదేవీలపై సమగ్ర విచారణ జరిపించాలి. పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు పెద్దింటి రామకృష్ణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.తెలంగాణ రాష్ట్రంలోని అన్ని యూనివ ర్సిటీల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, తెవివి ప్రక్షాళన కొనసాగించాలని డిమాండ్ చేస్తూ తె.యూ ఆర్ట్స్ కాలేజ్ ముందు పిడిఎస్యు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పిడిఎ స్యు జాతీయ యూని వర్సిటీల జాతీయ కన్వీనర్ ఎస్. నాగేశ్వరరావు, పిడిఎస్యు రాష్ట్ర అధ్యక్షులు పెద్దింటి రామకృష్ణలు మాట్లాడుతూ..తెలంగాణ యూనివర్సి టీలో జరుగుతున్న వివాదాలను పరిష్కరించాలని, అక్రమ నియమకాలు, పదోన్నతులపై చర్యలు తీసు కోవాలని, యూనివర్సిటీలో అకాడమిక్ వాతావర ణాన్ని పెంపొందించాలని పిడిఎస్యు ఉద్యమించిం దన్నారు. అందులో భాగంగానే రాష్ట్ర విద్యాశాఖ మంత్రిని సబితా ఇంద్రారెడ్డి, ఉన్నత విద్యాశాఖ కార్య దర్శి వాకటి కరుణ, ఉన్నత విద్యా మండలి చైర్మన్ ప్రొ ఫెసర్ లింబాద్రి, నిజామాబాద్ జిల్లా ఇంఛార్జి మంత్రి, ఎమ్మెల్యేలకు ఫిర్యాదు చేయడం జరిగింద న్నారు. వి ద్యార్థులు, విద్యార్థి సంఘాల ఉద్యమాల ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం స్పందించి వీసీ ప్రొ.రవీందర్ గుప్తా పైన చర్యలు తీసుకోవడం, కమిషనర్ నవీన్ మిట్టల్ ను యూనివర్సిటీ బాధ్యతల నుంచి తప్పించడాన్ని మేము స్వాగతిస్తున్నామన్నారు. ఇదే స్పిరిట్ తో ప్ర భుత్వం, అధికారులు ఉండాలని కోరారు. 2017 నుంచి తెవివిలో జరిగిన ఆర్థిక లావాదేవీలు, అక్రమ నియమాకాలు, పదోన్నతులపై సమగ్ర దర్యాప్తు జరి పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ యూనివ ర్సిటీని ప్రక్షాళన చేసి, అకాడమిక్ వాతావరణాన్ని పెంపొందించాలని కోరారు. అదేవిధంగా రాష్ట్రంలో ని అన్ని యూనివర్సిటీల్లో ఉన్న సమస్యలను పరిష్క రించాలని, అన్ని రకాల ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వ యూనివర్సిటీల రక్షణ, బలోపేతం కోసం, తెలంగాణ యూనివర్సిటీలో లో జరిగిన అక్రమ నియామకాలు, పదోన్నతులు, లావాదేవీలపై సమగ్ర చర్యలు తీసుకునే వరకు పోరాటం కొనసాగి స్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు ఎం.నరేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి కర్క గణేష్ జిల్లా ఉపాధ్యక్షులు అనిల్ జిల్లా నాయకులు వినోద్, సందీప్, సాయి, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.



## పచ్చదనముతో తెలంగాణ సస్యశ్యామలం.

**- నీడ, పండ్లను ఇచ్చే మొక్కలను నాటాలి ఎమ్మెల్యే దాసరి**

**విశాలభారతి - పెద్దపల్లి :** తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేస్తున్న హరితహారం తెలంగాణ రాష్ట్రం పచ్చదనముతో సశ్యసామలంగా దేశంలోనే ప్రథమ స్థానంలో ని లిచిందని పెద్దపెల్లి ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం సుల్తానాబాద్ మండలం సుద్దాల గ్రామంలో D86 కాలువ గట్టుపైన సర్పంచ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా ఎమ్మెల్యే మొక్కలను నాటారు. గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యే కి పుష్పగు చ్ఛం అందించి స్థానిక ప్రజాప్రతినిధులు స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. దేశంలోనే ఏ రాష్ట్రంలో లేనివిధంగా హరితహారంలో లక్షలాది మొక్కలను నాటి బీడువారిన భూములను పచ్చదనంతో కలకళలాడే విధంగా అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కింద న్నారు. మొక్కలను నాటి ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా పెంచాలని, తద్వారా వర్షాలు సమృద్ధి గా కురిసి పంటలు సమృద్ధిగా చేతి కంది రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనిస్తుందన్నారు. గతంలో ఇచ్చిన మాదిరిగానే ఈ ఏడాది కూడా గ్రామాల్లో అధికారుల నిర్ధారణ ప్రకారము పండ్లు, నీడనిచ్చే మొక్కలను పంపిణీ చేస్తామన్నారు. గ్రామాల్లో ప్రతీ నాలుగు అడుగులకు ఒక మొక్కను నాటే విధంగా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. అదే కాకుండా రాష్ట్రంలో సబ్బండ వర్గాల కోసం తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రారంభించి అమలు చేస్తుందన్నారు. బంగారు తెలంగాణ కోసం నిరంతరం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి మరోసారి మీ అందరి ఆశీర్వాదం ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు బంధు జిల్లా కో ఆర్డినేటర్ కాసర్ల అనంత రెడ్డి, ఎంపీపీ పొన్నమనేని బాలాజీరావు,AMC ఛైర్మెన్ బుర్ర మౌనికశ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షుడు పురం ప్రేమ్ చందర్ రావు, కన్వీనర్ దీకొండ భూ మేష్,సర్పంచ్ కాసర్ల అంజలి, ఎంపీటీసీ నిర్మలఓదె లు,ఉపసర్పంచ్ రాజు, జాగృతి కన్వీనర్ బొంకూరి ఐలయ్య, రైతు బంధు కన్వీనర్ శ్రీనివాస్ రావు,ప్ర శాంత్,బోయిని ముత్యాలు,గ్రామ శాఖ అధ్యక్షుడు సదయ్య, శ్రీనివాస్, సతీష్, కిషన్ రావు,పోచాలు, గ్రామ పాలకవర్గం,ఎంపీడీఓ , MEO గారు,AO , MPO , వివిధ శాఖల అధికారులు, ఏఎన్ఎంలు, అంగన్వాడీ టీచర్లు, ఆచావర్కార్లు, గ్రామస్తులు, బీఆ ర్ఎస్ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తుర్కయంజాల్ మున్సిపాలిటీ అభివృద్ధిపై చర్చకు సిద్ధం



**విశాలభారతి -తుర్కయంజాల్:** తు ర్కయంజాల్ మున్సిపాలిటీ అభివృద్ధిపై బహిరంగ చర్చకు సిద్ధమని, ఈనెల 26న సోమవారం ఉ.10.30కి అంబేద్కర్ చౌర స్తాకు రావాలని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే కిషన్‌రెడ్డికి, బీఆర్ఎస్ కౌన్సిలర్లకు చైర్ పర్సన్ అనురాధ రాంరెడ్డి సవాల్ విసిరారు. రాగన్నగూడలోని వార్డు కార్యాలయంలో కాంగ్రెస్ కౌన్సిలర్లతో కలిసి అనురాధ రాంరెడ్డి మీడియాతో మాట్లాడారు. తుర్క యంజాల్‌లో అభివృద్ధి కుంటుపడిందన్న బీఆర్ఎస్ నేతల వ్యాఖ్యలను ఖండిస్తున్నామ న్నారు. ప్రజలు చెల్లించిన ట్యాక్స్‌లతో మున్సిపాలిటీ ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని, రాష్ట్రంలోనే బెస్ట్ మున్సిపాలిటీ అవార్డ్ సాధించామని అనురాధ రాంరెడ్డి చెప్పారు. స్థానిక ఎమ్మెల్యే కిషన్‌రె డ్డి తమ మున్సిపాలిటీకి చిల్లిగవ్వ ఇవ్వలేదన్నారు. బీ ఆర్ఎస్ సభ్యులు ఉన్న ఆరు వార్డులకు కూడా ఆయన చేసిందేమీలేదని దుయ్యబట్టారు. ప్రభుత్వం రాష్ట్ర వ్యా ప్తంగా చేపట్టిన మిషన్ భగీరథ పథకం కింద వచ్చిన నిధులను ఎమ్మెల్యే తనవిగా చెప్పుకోవడం సిగ్గుచేట న్నారు. వివాదాస్పద స్థలాల్లో మున్సిపల్ బిల్డింగ్, వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్‌కు మంత్రి కేటీఆర్‌తో శంకు స్థాపనలు చేయించారని, ఇంతవరకు అతీగతి లేద న్నారు. తుర్కయంజాల్‌కు తమ పాలకవర్గం చేసిన అభివృద్ధి ఏంటో, ఎమ్మెల్యే కిషన్‌రెడ్డి చేసిన అభివృద్ధి ఏంటో తేల్చుకుందామని, ఈనెల 26న అంబేద్కర్ చౌరస్తాకు రావాలని సవాల్ చేశారు. కాంగ్రెస్‌కు చెందిన 17మంది కౌన్సిలర్లు, నలుగురు కోఆప్షన్ సభ్యులతో తాము సిద్ధంగా ఉంటామని తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుం డ్లపల్లి ధన్‌రాజ్‌గౌడ్, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కౌశికె ఐలయ్య, టి.పీసీసీ సభ్యులు, కౌన్సిలర్ కాకుమాను సునీల్, కౌన్సిలర్లు కొత్తకుర్మ మంగమ్మ శివకుమార్, మేతరి అనురాధ దర్శన్, కుంట ఉదయశ్రీ గోపాల్‌రె డ్డి, నక్క శివలింగం గౌడ్, కంబాలపల్లి ధన్‌రాజ్, కో ఆప్షన్ సభ్యులు సుజాత అలీ, నాయకులు వంగేటి గోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## పిపైఎల్ జిల్లా 8వ మాసభలను జయప్రదం చేయండి.




**నిజామాబాద్ బ్యూరో- విశాలభారతి :** జున్ 25 తేదీన నిజామాబాద్ నగరంలో జరిగే ప్రగతిశీల యువజన సంఘం (పి.వై.ఎల్) నిజామాబాద్ ,8వ జిల్లా మహాసభలకు యువతి, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పి.వై.ఎల్ రాష్ట్ర అధ్యక్షులు సాయి రెడ్డి జిల్లా కార్యదర్శి సత్యం పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సోమవారం జిల్లా మహాసభల కరపత్రాన్ని విడుదల చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడు తూ.. జిల్లాలో యువతను పీడించిన సింగిల్ నెంబర్ లాటరీలను, గుట్కా ను నిషేధించాలని అనేక ప్రజా సమస్యల పై పోరడమని ఈ రాష్ట్రంలో టిఆర్ఎస్ ప్ర భుత్వం అధికారంలోకి వచ్చి 9 ఏండ్లు గడిచిన నేటికి నిరుద్యోగ సమస్యను పరిష్కరించడంలో, ఉపాధి అవకాశాలు కల్పించడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో నిరుద్యోగులకు ఆత్మహత్యలే శరణమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు.త్వరలో నోటిఫికే షన్ పేరుతో కాలయాపన చేస్తూ నిరుద్యోగులను గోసపెడు తున్నా రని అన్నారు.ఇచ్చిన నోటిఫికేషన్ లకు పేపర్ రూప కల్పన జరగకముందే లికేజ్ కు పాల్పడుతున్నారని అన్నారు.ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి హామీలు నీటి బుడగలుగానే మారాయని మండి పడ్డారు. ప్రజా ఉద్యమ కారులపై నల్లచట్టాలను ప్రయోగించి నిత్యా నిర్బంధం కొనసాగిస్తున్నదని అన్నారు. హరి తహారం పేరిట తరతరాలుగా సాగుచేసు కుంటున్న పోడు భూములను బలవంతంగా లాక్కుంటున్నారని అన్నారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం హిందూ మతో న్మాదంతో పాలన సాగిస్తూ ప్రజలను, యువతను మభ్యపెడుతున్నారని కార్పొరేట్ సంస్థలకు రాయితీలి చ్చి,ప్రజలపై పన్నులబారాన్ని మోపుతున్నా రని అన్నారు. ప్రభుత్వ ఆస్తులను కార్పొరేట్ కు కట్టబె డుతున్నారని తెలిపారు. నూతన చట్టాలను కార్పొరేట్ కు అనుకూలంగా తీసుకువస్తు న్నారని అన్నారు మో డీ,కేసీఆర్ ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలపై ప్రగతిశీల యువజన సంఘం (పి.వై.ఎల్) ఉద్యమి స్తూనే, సమాజంలో దోపిడీ, పీడన,అసమానతలకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహిస్తుందని తెలిపారు. అందులో భాగంగానే గత ఉద్యమాలను సమీక్షించు కొని, భవిష్యత కార్యచరణ రూపొందించుకోవడాని కి ఈ మహాసభలు జరుపుతున్నామని అన్నారు. ఈ సభలను అన్నివర్గాల ప్రజలు సహాయ, సహకారాలు అందించి జయప్రదం చేయాలని కోరారు. జిల్లా ఉపా ధ్యక్షులు నరసయ్య జిల్లా సహాయ కార్యదర్శి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## కారు విడిచి హస్తంలోకి భారీ చేరికలు



**విశాల భారతి - కాల్వ శ్రీరాంపూర్ :** కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రానికి సంబంధిం చిన 200 మంది BRS (TRS) & BJP నాయకులు, కార్యకర్తలు ఈ అధికార పార్టీ ఎమ్మెల్యే అరాచకాలకు,అవినీతికి చరమగీతం పాడేందుకు కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే, టీపీసీసీ ఉపాధ్యక్షులు చింతకుంట విజయరమణ రావు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.ఈ సందర్భంగా వారందరికీ కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి అహర్నిశలు శ్రమించి పార్టీకి పూర్వ వైభవాన్ని తీసుకురావాలని పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో కాల్వశ్రీరాంపూర్ మాజీ ఎంపిపి సారయ్య గౌడ్, కాల్వశ్రీరాంపూర్ కాంగ్రెస్ పార్టీ నాకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 26న కలెక్టరేట్ ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయండి.



**మోతె - విశాలభారతి :** మోతె మండల పరిధి లోని రావి పహాడ్, అప్పన్నగూడెం, విబలాపురం, నాగయ్య గూడెం, మోతె గ్రామాలలో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇళ్లను అర్హులైన పేదలకు ఇవ్వా లని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో ఈ నెల 26న జరిగే సూర్యాపేట కలెక్టరేట్ ముట్ట డికి పేదలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం మండల పరిధిలో ని అప్పన్నగూడెం గ్రామంలో ప్రభుత్వం నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇళ్లను అక్రమంగా ఆక్రమించిన వారిని ఖాళీ చేయించాలని వారిని వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరాహార దీక్షకు ఆయన మద్దతు, సంఘీభావం తెలిపి ఆయన మాట్లా డుతూ అధికారులు గ్రామాలలో సర్వే చేసిన లిస్టులో ఉన్న లబ్ధిదారులకు ఇల్లు ఇవ్వకుండా అర్హత లేని వారికి డబల్ బెడ్ రూమ్ ఇళ్లను కేటాయించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయమై అనేకసార్లు జిల్లా కలెక్టర్, ఆర్డిఓ, తాసిల్దార్ కు ఫిర్యాదు చేసిన నేటికీ పట్టించుకున్న నాధుడే కరువయ్యాడని ఆరో పించారు. అర్హులైన పేదలందరికీ డబల్ బెడ్ రూమ్ ఇల్లు సాధించేంతవరకు రాజకీయాలకి అతీతంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈనెల 26న అఖిలపక్ష పార్టీల ఆధ్వర్యంలో అర్హులైన పేదలకు డబల్ బెడ్ రూమ్ ఇవ్వాలని సూర్యాపేట జిల్లా కలె క్టరేట్ కార్యాలయాన్ని ముట్టడిస్తున్నామన్నారు. మోతె ఎస్సై, తాసిల్దార్, టిఆర్ఎస్ పార్టీకి ఏజెంట్ గా పనిచేస్తున్నారని విమర్శించారు. పేదలపై దాడికి పాల్పడిన బీఆర్ఎస్ పార్టీ నాయకులపై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్ల విషయంలో ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అనుసరిస్తున్న విధానం ముమ్మాటికి ప్రజా వ్యతిరేక విధానం అని ఎమ్మెల్యే తక్షణమే తన వైఖరిని మార్చుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల రానున్న ఎన్నికల్లో ఓటమి తప్పదని హెచ్చరించారు. అధికారం ఉందని అహంకార దాహంతో వ్యవహరిస్తే గత పాలకులు పట్టిన గతే బొల్లం మల్లయ్య యాదవ్ కు పడుతుం దని హెచ్చరించారు. అనంతరం వంట వార్పు నిర్వ హించారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మట్టిపల్లి సైదులు అధ్య క్షతన జరిగిన ఈ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి ,కాంగ్రెస్ పార్టీ కిసాన్ సేల్ నాయకులు ముదిరెడ్డి మధుసూ దన్ రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట గోపి, సిపిఎం మండల నాయకులు వెలుగు మధు చేగువేరా, సోమ గాని మల్లయ్య, గ్రామ కాంగ్రెస్ నాయకులు సుధాకర్ రెడ్డి, న్యూ డెమోక్రసీ గ్రామ నాయకులు లింగయ్య, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సోమ గాని జానకి రాములు, డబల్ బెడ్ రూమ్ ఇళ్ల సాధన కమిటీ మండల ప్రధాన కార్యదర్శి వీరమల్ల వెంకట్ ,నాయకులు పొడపంగి నగేష్,సంద్ర మధు, పేరుమాండ్ల నాగమణి, పొడపంగి దుర్గమ్మ ,కల్లేప ల్లి సుగుణమ్మ, ఇట్ట మల్ల మాణిక్యమ్మ ,పెరుమాండ్ల ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**విశాలభారతి - సుల్తానాబాద్ :** సుల్తానాబాద్ మండల కేంద్రంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షతన రాహుల్ గాంధీ యొక్క జన్మదిన వేడుకలు నెహ్రూ విగ్రహం దగ్గర ఎంతో వైభవంగా నిర్వహించారు. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ గతంలో ఎంతో అభివృ ద్ధి కార్యక్రమాలు చేసినటువంటి ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందని, రాజీవ్ గాంధీ ప్రవేశపెట్టినటువం టి టెక్నాలజీ వ్యవస్థ ఈరోజు కూడా ఆరోజు చేసినటు వంటి టెక్నాలజీని వాడుకోవడం జరుగుతుందన్నా రు. ప్రాజెక్టులు, ఇందిరమ్మ ఇల్లులు, గరీబీ హటావో అనే నినాదంతో బడుగు బలహీన వర్గాలకి చేయూ తనివ్వడం జరిగింది. అదేవిధంగా కుల మతాలకి అతీతంగా ప్రతి ఒక్కరికి కూడా దగ్గరగా ఉంటూ కాంగ్రెస్ పార్టీని రాహుల్ గాంధీ ముందుకు తీసుకు పోవడం జరుగుతుంది. రేపు రాబోయే రోజుల్లో సా ర్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అఖండ విజయం తేవాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులను కాంగ్రెస్ పార్టీ నా యకులని ప్రజలని వేడుకోవడం జరుగుతా ఉంది ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిలుక సతీష్, కౌన్సిలర్స్ సునీత రాజు,రాజయ్య, నిషిత్, మాజీ ఎంపీటీసీ రాజలింగం, తిరుపతి, మోబిన్, నన్ను, మియా మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అభిమానులు ప్రతి ఒక్కరు కూడా హాజరు కావడం జరిగింది వారందరి కూడా బ్లాక్ కాంగ్రెస్ పార్టీ తరఫున హృ దయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

విశాల భారతి
మంగళవారం, హైదరాబాద్ 20 జూన్ 2023

## ప్రతిఒక్కరూ మొక్కలు నాటి వాటి

# సంరక్షణ బాధ్యతలు తీసుకోవాలి

- రాష్ట్రంలో మరో పామాయిల్ హరితహారం రాబోతుంది.
- ఆకుపచ్చని తెలంగాణ నిర్మాణం సీఎం కేసీఆర్ లక్ష్యం
- రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డిగోవర్ధన్.




**నిజామాబాద్ బ్యూరో- విశాల భారతి :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా సోమవా రం నిజామాబాద్ జిల్లా ఇందల్వా యి మండల తిర్మన్ పల్లి గ్రామంలో ఫారెస్ట్ నర్సరీ లో 'హరితోత్సవం' కార్యక్రమంలో రాష్ట్ర ఆర్టీసీ చైర్మన్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, జిల్లా యువ నాయకులు జిల్లా పరిషత్ ఆర్థిక ప్రణాళిక సంఘ సభ్యులు ధర్పల్లి జెడ్పిటిసి శ్రీ బాజిరెడ్డి జగన్మోహన్ పాల్గొన్నీ మొక్కలు నాటారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో రూరల్ ఎమ్మెల్యే, ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ.. హరితహారం సృష్టికర్త ముఖ్యమంత్రి కేసీఆర్ అని,సెంట్రల్ గవర్నమెంట్ నిధులు వందల కోట్ల ఉన్నాయి, గతంలో వాటిని అడిగే నాథుడు లేకుండా ఉండేవారని పేర్కొన్నారు. కానీ తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి కేసీఆర్ ఢిల్లీకి వెళ్లి వారితో కొట్లాడి నిధులు తీసుకొచ్చి న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ దక్కుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అటవీ శాతాన్ని పెంచాల న్న సదుద్దేశంతో సీఎం కేసీఆర్ 'తెలంగాణకు హరితహారం' కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి ఇప్పటివరకు కోట్ల మొక్కలను నాటి సంరక్షించడంతో పచ్చదనం పరిఢవిల్లుతున్నది అని అన్నారు.ఇప్పటిదాకా రాష్ట్ర వ్యాప్తంగా 273.33 కోట్ల మొక్కలు నాటాము.రాష్ట్ర వ్యాప్తంగా 14, 864 నర్సరీల ఏర్పాటు. హరితహారం నిర్వహణ కోసం ఇప్పటిదాకా 10,822 కోట్ల వ్యయం.19, 472 పల్లె ప్రకృతి వనాల ఏర్పాటు.(13,657 ఎకరాల్లో)2,011 బృహత్ ప్రకృతి వనాల ఏర్పాటు. (6,298 ఎకరాల్లో) ఇదంతా హరితహారం తో సాధ్యం అయింది అని అన్నారు.

తొమ్మిదేళ్లలో అటవీ పునరుద్ధరణ ద్వారా సాధించిన విజయాలు 13.44 లక్షల ఎకరాల అటవీ పునరుద్ధరణ, 2.03 లక్షల ఎకరాల్లో ప్లాంటేషన్ పూర్తి చేశాము. 24.53 కోట్ల మొక్కలు నాటడం జరిగింది. పునరుద్ధరణ ద్వారా పెరిగిన మొక్కలు 53.84 కోట్లు.10,886 కి.మీ. మేర అటవీ ప్రాంతాల చుట్టూ కందకాలు తవ్వకం.అగ్ని ప్రమాదాల నివారణ కోసం 21,452 కి.మీ. మేర ఫైర్ లైన్లు ఏర్పాటు. నేల మరియు తేమ పరిరక్షణ కోసం అడవుల్లో పెద్ద ఎత్తున నీటి యాజమాన్య పద్ధతుల అమలు. చెక్డ్యాములు, ఇంకుడు చెరువులు, కుంటలు మొదలైనవాటి నిర్మాణం. పట్టణ ప్రాంత అటవీ ఉద్యానవనాలు (అర్బన్ ఫారెస్ట్ పార్కులు) & హరిత వనాలు రాబోయే రోజుల్లో తీర్మన్ పల్లి హైవే పక్కన 108 ఎకరాల్లో ₹ 5 కోట్ల రూపాయలతో అర్బన్ ఫారెస్ట్ పార్కు నిర్మాణం కాబోతుంది అని తెలిపారు.

రాష్ట్రంలో 23 శాతం ఉన్న పచ్చదనం 9 సంవత్సరాలో 7 శాతం పచ్చదనం పెంచం కోతులు వాపసు పోయి వానలు రావాలని కేసీఆర్ హరితహారం ప్రవేశ పెట్టారు.. హరిత తెలంగాణ కోసం ఎమ్మెల్యేల జీతం నుండి 1 శాతం సెస్ వసూలు చేస్తున్నారు.. నిధులను అనేక మార్గాల ద్వారా సమకూర్చారు. రాష్ట్రంలో వాణిజ్య పంటలను ప్రోత్సాహిస్తూ హరిత పామాయిల్ సాగు విస్తీర్ణం కోసం ప్రభుత్వం అనేక సబ్సిడీ లు ఇస్తుంది.. ప్రభుత్వం ఇచ్చినా ప్రతి చెట్టును బతికించి ముఖ్యమంత్రి కేసీఆర్ కలను సాకారం చేయాలని ఎమ్మెల్యే తెలిపారు.

కానీ కొంతమంది బీజేపీ నాయకుల తీరు దేవుడి మీద కథలు చెప్పి ఓట్లు వేసుకుంటు న్నారు కదా.. మీరు రాముడు పేరు చెప్పి.. మీరు శివుడి పేరు చెప్పి.. మీరు అన్ని వారాలల్లో ఏ దేవుడు ఉంటాడో అది చెప్పి.. భజన కార్యక్రమాలలో దేవుడు గుడిలో కూడా రాజకీయాలు చేస్తున్నారని అన్నారు. దేశాన్ని అప్పుల మయంగా మార్చిన ఘనత బిజెపి పార్టీది, ప్రభుత్వం నుండి నిర్వహిస్తున్న కార్యక్రమాలకు అందరూ అర్హులే.. ఏదో ఒకటి సాకు పెట్టుకొని రాజకీయం చేయడం బిజెపి పార్టీకే చెల్లుతుంది అని ఆయన మండిపడ్డారు.

ఈ కార్యక్రమంలో జిల్లా యువ నాయకులు జిల్లా పరిషత్ ఆర్థిక ప్రణాళిక సంఘ సభ్యులు ధర్పల్లి జెడ్పిటిసి శ్రీ బాజిరెడ్డి జగన్మోహన్ , ఉమ్మడి జిల్లాల డీసీఎంఎస్ చైర్మన్ సాంబారి మోహన్ , స్థానిక ఎంపీపీ రమేష్ నాయక్ , మండల అధ్యక్షులు దాస్ , సర్పంచ్ ఫోరం అధ్యక్షులు సత్యనారాయణ , వివిధ మండలాలకు చెందిన ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ అన్ని అనుబంధ సంఘాల నాయకులు, అటవీ శాఖ అధికారులు పోలీస్ సిబ్బంది మరియు రెవెన్యూ ఆఫీసర్, తదితరులు పాల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణకి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

**చిట్యాల - విశాలభారతి :** చిట్యాల మండలం గుండ్రాంపల్లి లో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హరిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, జెడ్పీ చైర్మన్ బండ నరేందర్ రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గుండ్రాంపల్లి గ్రామ పరిధిలో జాతీయ రహదారి పక్కన సీఎం కేసీఆర్ నాటిన మొక్క వద్ద పూజలు చేసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చిరుమర్తి మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షించాలని ఉద్దేశంతో ముఖ్యమంత్రి కేసీఆర్ హరితోత్సవాన్ని నిర్వహిస్తున్నారని

గ్రామాలలో పల్లె ప్రకృతి వనాలు నర్సరీలు ఏర్పాటు చేసి స్వచ్ఛమైన గాలి అందేలా ఈ మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారని అన్నారు. ఈ హరితహారం కార్యక్రమం ఒక విప్లవంగా కొనసాగుతుందని అన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని, మరియు భావితరాల భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని మొక్కలు నాటడం అలవాటుగా చేసుకోవాలని అలాగే వాటిని పరిరక్షించాలని సూచించారు. ఈకార్యక్రమంలో డిఆర్ డి ఓ అధికారిని కాలిందిని, ఎంపీపీ కొలను సునీత వెంకటేష్ గౌడ్, మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆది మల్లయ్య, ఎంపీడీవో లాజర్ ఎంపీఓ పద్మ, ఏపివో శ్రీలత, గుండ్రాంపల్లి సర్పంచ్ రత్నం పుష్ప నరసింహ, ఉపసర్పంచ్ శ్రీనివాస్, ఎంపీటీసీలు పద్మ కుమార స్వామి, దేవరపల్లి సత్తిరెడ్డి, మండల బిఆర్ ఎస్ పార్టీ అధ్యక్షుడు ఆవుల ఐలయ్య, పొన్నం లక్ష్మయ్య, శివశంకర్ గౌడ్, జిట్ట బొందయ్య, వివిధ హోదాలలో ఉన్న నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత



**నల్లగొండ - విశాలభారతి :** నల్లగొండ జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో తెలంగాణ హరితోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల బాగంగా జిల్లా యస్.పి అపూర్వ రావు ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలలో తెలంగాణ హరిత దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటడం జరిగింది. గుర్రంపోడ్ పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రొబేషనరీ ఐపీఎస్ శేషాద్రిని రెడ్డి పాల్గొని మొక్కలు నాటడం జరిగింది.జిల్లా పోలీస్ కార్యాలయంలో అడిషనల్ ఎస్పీ కె. ఆర్.కె ప్రసాద రావు పాల్గొని మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని చెట్లను పెంచడం ద్వారా మానవాళికి ఎంతో దోహదడుతుందన్నారు. (వృక్షో రక్షతి,రక్షిత) చెట్లను మనం కాపాడితే అవి మనల్ని కాపాడుతాయి కాబట్టి ప్రతి ఒక్కరూ చెట్లను నాటి ప్రాణవాయువు పెంచి వాతావరణాన్ని కాపాడుదాం అన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ అడిషనల్ ఎస్పీ హనుమంత రావు, అన్ని పోలీస్ స్టేషన్ పరిధిలో సిఐలు,ఆర్ ఐలు, యస్.ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

## 'అక్రమ కేసులపై నిరసన'

**విశాలభారతి - తుర్కయంజాల్ :** హయత్‌నగర్ మండలం సాహెబ్‌నగర్‌లో గుడిసెలు వేసుకొని పోరాటం చేస్తున్న పేదలపై అక్రమ కేసులు బనాయించి, జైలుకు పంపడం హేయమైన చర్య అని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు డి.కిషన్ అన్నారు. పేదలపై అక్రమ కేసులను నిరసిస్తూ తుర్కయంజాల్ చౌరస్తాలోల ప్రజా సంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో నాగార్జునసాగర్ రహదారిపై రాస్తారోకో, ధర్నా నిర్వహించి రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా కిషన్ మాట్లాడుతూ అర్హులైన నిరుపేదలకు ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వానికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్నా స్పందించకపోవడం దారుణమన్నారు. ప్రజాసంఘాల పోరాట వేదిక ఆధ్వర్యంలో హయత్ నగర్ మండలం సాహెబ్ నగర్ సర్వే నెంబర్ 71/1లోని ప్రభుత్వ భూమిలో పేదలు గుడిసెలు వేసుకున్నట్లు తెలిపారు. గుడిసెల కోసం పోరాటం చేస్తున్నసీఐటీయూ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎం. చంద్రమోహన్, గణేష్ గౌడ్‌తో పాటు 10మంది మహిళలపై నాన్‌బెయిలబుల్ కేసులు బనాయించారని వాపోయారు. వీరిపై పెట్టిన కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ప్రకాష్ కారత్, ఆశీర్వాదం, వడ్డెర వృత్తిదారుల సంఘం జిల్లా నాయకులు కొంచెం వెంకట కృష్ణ, మహిళా సంఘం నాయకురాలు కె.శారద, సీఐటీయూ నాయకులు మండల సత్యనారాయణ, యాదగిరి, మధు, శివప్రసాద్, యాదయ్య, బీరప్ప, శేఖర్ రెడ్డి, హనుమంత్ రెడ్డి, లింగారెడ్డి, రామకృష్ణ, వసురయ్య, సిద్ధు తదితరులు పాల్గొన్నారు.

# మన ఊరుమన బడితో ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ

**- ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**





**మోతె - విశాలభారతి:** మోతె మండల పరిధిలోని నామవరం ఉన్నత పాఠశాలలో అభివృద్ధికి 33 లక్షలు, ఉర్లుగొండ ఉన్నత పాఠశాలలో 70 లక్షలు, ప్రాథమిక పాఠశాలకు 6 లక్షలు, తుమ్మ గూడెం 38 లక్షలు, నరసింహపురం 35 లక్షలు, రావికుంట తండా 6 లక్షలు, కూడలి 6.80 లక్షల రూపాయల మొత్తంగా ఆయా పాఠశాలకు ఒక కోటి 95 లక్షల రూపాయల వ్యయంతో పాఠశాల అదరపు గదులు మౌలిక సదుపాయాల కోసం నిర్మించిన పాఠశాలను మన ఊరుమన బడి మొదటి విడతలో చేపట్టిన పనులను ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకవర్గాల నిర్లక్ష్యంతో ప్రభుత్వ పాఠశాలలు పోయాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రభుత్వ విద్యా రంగ రక్షణకు శ్రీకారం చుట్టిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎస్సీ బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ గురుకుల పాఠశాల ఏర్పాటు చేసి పేద మధ్య తరగతి వర్గాల పిల్లలకు ఉచితంగా కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తుందన్నారు అని ఆయన తెలిపారు. గ్రామాల్లో ఉన్న ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసేందుకు మన ఊరు మన బడి పథకం తో ఈ ఏడాది నుండి ఇంగ్లీష్ మీడియాం విద్యతో పాటు మౌలిక సదుపాయాలు అదనపు తరగతి గదులు, మంచినీటి సౌకర్యం, విద్యుత్తు మూత్ర శాలలు, మరుగుదొడ్లు, కిచేన్ షెడ్లు, డైనింగ్ హాల్లు, ప్రహరీ గోడలు,డిజిటల్ క్లాస్ రూమ్స్ ల ఏర్పాటుకోసం లక్షల బడ్జెట్ను పాఠశాల విద్యా కమిటీ ఖాతాల్లో జమ చేసింది అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా నాణ్యమైన విద్య తో పాటు సన్న బియ్యంతో మధ్యాహ్న భోజనం వారానికి మూడు కోడి గుడ్లు ఉచితంగా పుస్తకాలు దుస్తులు అందజేస్తూ తెలంగాణ ప్రభుత్వం విద్యార్థుల సంక్షేమంలో దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో ఉందన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వం కల్పించే సదుపాయాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు శీలం సైదులు , సర్పంచ్ నర్సిరెడ్డి, ఉప సర్పంచ్ ఉబ్బ పెళ్లి రామచంద్రు ఉప్పమ్మ, వార్డు మెంబర్లు, ఆ గ్రామ పాఠశాల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు కే సూర్యనారాయణ, నరసింహారావు, గిరి, నవీన్ మండల నాయకులు కండక్టర్ వెంకన్న, కుక్క బిక్షం, కారింగుల శ్రీనివాస్ గౌడ్, ఆయా గ్రామ ప్రజాప్రతినిధులు ఆ గ్రామ ప్రజలు, ఆ పాఠశాల విద్యార్థులు ఆశా వర్కర్, మున్సిపాలిటీ వర్కర్స్, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## ఏవో, ఏఈవోలకు ఏడాదిగా నరకం చూపుతున్న జిల్లా వ్యవసాయాధికారి.

**నిజామాబాద్ బ్యూరో- విశాల భారతి :** అతనో జిల్లా వ్యవసాయాధికారి. పేరు తిరుమల ప్రసాద్. ఆంధ్రకు చెందినోడు. కానీ తెలంగాణ అంటాడు. డీఏవో గోవింద్ బదిలీ తర్వాత లూప్‌లైన్‌లో ఉన్న తిరుమల ప్రసాద్‌ను జిల్లాకు పంపారు. ఇక అప్పటి నుంచి ఏవో, ఏఈవోలకు చుక్కలు చూపుతున్నాడు. ఓ సినిమాలో ఎల్బీ శ్రీరామ్ తనకు గుడ్ మార్నింగ్ చెప్పి మరీ పెట్టించుకున్నట్టు .. అన్నీ అడిగి చేయించుకుంటాడు. మర్యాద.. మర్యాద అంటూ ప్రతిక్షణం వారిని వెంటాడుతుంటాడు. నిలబడి ఉండాలంటాడు. సెల్యూట్ చేయాలంటాడు. మీటింగు ముగిసే వరకు నిలబడి బుద్ధిగా చేతులు కట్టుకోవాలంటాడు. ఇవేం తప్పలంటూ చిన్నదానికి పెద్దదానికి పై అధికారులకు ఫిర్యాదులు చేస్తూ ఉంటాడు. మామూళ్లు సమర్పించుకోవాలని ఇన్‌డైరెక్ట్ సిగ్నల్స్ ఇస్తాడు.

ఒక్కక్కరూ యాబై వేల చొప్పున ఇప్పటికే ఐదారు లక్షలు సమర్పించుకున్నాట ఇతగాడికి. ఏడాదిగా ఇదే తంతు. రాచి రంపాన పెట్టి వారిని సాధిస్తున్నాడు. సదురు ఈ సైకో చరిత్ర తవ్వితే సేమ్ అక్కడ కూడా ఇదే ఫిర్యాదు. పెద్దపల్లిలో గతంలో డీఏవోగా చేశారు. సైకో మాదిరి ప్రవర్తన. డీలర్లతో కుమ్మక్కు. అధికారులకు చుక్కలు. ఏరికోరి మర్యాద. ప్రొటోకాల్ పేరుతో మానసిక వేధింపులు. అందరూ డిసీజ్ వచ్చి చస్తే వీడు డిసిప్లిన్ అంటూ చస్తాడు అని ఓ సినిమాలో డైలాగ్. ఆ విధంగా ఉంటుంది సదరు అధికారి చాదస్తం. మాకు ఈ అధికారి వద్దు బాబో అంటూ ఏవోలు, ఏఈవోలు అంతా కలిసి కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. మూకుమ్మడి సెలవులు పెట్టి పోరాటానికి సిద్ధమయ్యారు.



## పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో నిత్యశ్రీ కి సన్మానం.

**నిజామాబాద్ బ్యూరో- విశాల భారతి :** నిజామాబాద్ జిల్లా జగ్రాన్ పల్లి మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన నిత్యశ్రీ ఇటీవల విడుదలైన నీట్ ఫలితాల్లో 200969 ర్యాంక్ ను సాధించి మండలానికి గర్వకారణమైనట్లు బ్రాహ్మణపల్లి పద్మశాలి సంఘం అధ్యక్షుడు శ్రీపతి శేఖర్ పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ఉన్నత చదువులకు పదివేల 116 పద్మశాలి సంఘం తరపున ఆర్థిక సాయం అందజేశారు. నిత్యశ్రీ రానున్న రోజుల్లో ఉన్నత చదువులు చదివి మంచి డాక్టర్ ప్రజలకు సేవలు అందించాలని పద్మశాలి సంఘ సభ్యులు కోరారు. అనంతరం ఆమెను శాలువా పుష్పగుచ్చంతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం అధ్యక్షుడు శ్రీపతి శేఖర్ గ్రామ అధ్యక్షులు రుద్ర రాజేశ్వర్, గాండ్ల శ్రీనివాస్, రుద్రా రాజేశ్వర్, రుద్ర రాజేందర్, గంగాధర్, శ్రీమాన్ పంచాక్షరి స్వామి, నాందేవ్ రవి తదితరు పాల్గొన్నారు.

# మహిళలు ఏ దుస్తులు వేసుకోవాలో.. హోంమంత్రి చెబుతారా..?

- మహిళలకు బహిరంగ క్షమపణ చెప్పాలి..
- అఘాయిత్యాలు..హత్యలు పెరుగుతున్నా.. చర్యలు తీసుకోవడం మానేసిరాష్ట్ర హెూం మంత్రి ఇలాంటి కామెంట్సా..?
- తెలుగు మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు భవనం షకీలారెడ్డి డిమాండ్..




**హైదరాబాద్,విశాల భారతి:** మహిళలు ఏ దుస్తులు వేసుకోవాలో హెూం మంత్రి చెబుతారా ..?రాష్ట్రంలో మహిళలపై అఘాయిత్యాలు, హత్యలు పెరుగుతున్నా .. వీటిపై చర్యలు తీసుకోవడం మానేసి,రాష్ట్ర హెూం మంత్రి ఇలాంటి కామెంట్స్ చేయడం బాధాకరమని రాష్ట్ర తెలుగు మహిళా విభాగం అధ్యక్షురాలు భవనం షకీలా రెడ్డి అన్నారు. ఈ మేరకు సోమవారం హైదరాబాద్ లోని ఎన్టీఆర్ ట్రస్ట్ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు.. ఒక కళాశాలలో తలెత్తిన వివాదం నేపథ్యంపై రాష్ట్ర హోం మంత్రి మహ్మమూద్ అలీ ప్రసంగంలో మహిళలు యూరోపియన్ల తరహాలో పొట్టి దుస్తులు వేసుకుంటే ఇబ్బందని, అలా కురచ దుస్తువులు వేసుకునే మహాళలు ఇబ్బందుల పాల వుతున్నారన్న వ్యాఖ్యాలను తీవ్రంగా ఖండించారు. బాధ్యతాయుతమైన హెూదాలో ఉన్న రాష్ట్ర మంత్రి బాధ్యతను మరిచి మహిళల పై మాట్లాడే మాటలు సమాజానికి తప్పుడు సంకేతాలు ఇస్తాయన్నారు. హెూం మంత్రి మహిళలకు తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. బోడపాటి షేజల్ అనే మహిళా అధికార పార్టీకి చెందిన ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య తనను లైంగిక వేధింపులకు గురి చేస్తున్నారని, రాష్ట్ర పోలీసులకు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోలేదని ఆవేదన వ్యక్తంచేశారు. షేజల్ ఢిల్లీలో మానవ హక్కుల సంఘానికి అలాగే సిబిఐకి ఫిర్యాదు చేశారని తెలిపారు. తనకు తెలంగాణ రాష్ట్ర పోలీసుల దర్యాప్తు పై విశ్వాసం లేదని స్పష్టం చేసిన షేజల్ ఫిర్యాదుపై రాష్ట్ర ప్రభుత్వం నిష్పక్షపాతంగా ఎందుకు విచారణ జరిపించడం లేదని అని ప్రశ్నించారు. బాసర ట్రిపుల్ ఐటీలో ఇద్దరు విద్యార్థులు ఆత్మహత్య చేసుకున్నారని ప్రభుత్వయంత్రాంగం దృష్టిపెట్టి ఈ లాంటి సంఘటనలు చోటు చేసుకోకుండా వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రంలో మహిళా అఘాయిత్యాలపై నమోదు అవుతున్న కేసులలో 2 శాతం మాత్రమే న్యాయం జరుగుతున్నదని... తెలిపారు. ఇలాంటి వాఖ్యలు చేసే మంత్రులను ముఖ్యమంత్రి నియంత్రించాలని, వెంటనే హెూం మంత్రి మహిళల దుస్తులపై చేసిన వ్యాఖ్యలను ఉపసంహరించుకొని, క్షమాపణ చెప్పాలని డిమాండ్ అన్నారు.



## కొనసాగుతున్న నాలుగవ ఐదవ సెమిస్టర్ పరీక్షలు.

**- ఏడుగురు డిబార్**

**నిజామాబాద్ బ్యూరో - విశాల భారతి** నిజామా బాద్ జిల్లా డిచ్పల్లి మండల కేంద్రంలో ఉన్న తెలంగాణ విశ్వ విద్యాలయం పరిధిలో సోమవారం ఉదయం జరిగిన డిగ్రీ 4వ సెమిస్టర్ రెగ్యులర్ మరియు 5వ సెమిస్టర్ బ్యాక్ లగ్ పరీక్షకు 8847మంది విద్యార్థులకు గాను 8221మంది హాజరయ్యారని,620గురు విద్యార్థులు గైర్హాజరయ్యా రని,మధ్యాహ్నం జరిగిన యూజీ 2వ సెమిస్టర్ రెగ్యులర్ మరియు 3వ సెమిస్టర్ బ్యాక్ లగ్ పరీక్షకు 10,461 మంది నమోదు చేసుకోగా 9699 విద్యార్థులు పరీక్షకు హాజరయ్యారని, 762మంది విద్యార్థులు గైరాజరయ్యారని, తెలంగాణ విశ్వవిద్యాలయం పరీక్షల నియంత్రణ అధికారిని ప్రొఫెసర్ అరుణ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం జరిగిన 5వ సెమిస్టర్ బ్యాక్లాగ్ తెలుగు పరీక్షలో ఇద్దరు విద్యార్థులు డిబార్ కాగా , ఫైనాన్షియల్ అకౌంటింగ్ లో ఒకరు, స్టాటస్టిక్స్ సబ్జెక్టులో ఇద్దరు విద్యార్థులు మధ్యాహ్నం జరిగిన మూడవ సెమిస్టర్ బ్యాక్లాగ్ పరీక్షలు ప్రభుత్వ డిగ్రీ కళాశాల కామారెడ్డిలో మాల్ ప్రాక్టీస్ చేస్తూ డిబార్ అయ్యరు.మధ్యాహ్నం జరిగిన మూడవ సెమిస్టర్ కెమిస్ట్రీ బ్యాక్లాగ్ పరీక్ష సి.ఎస్.ఐ డిగ్రీ కళాశాల నిజామాబాద్ నందు 04 గురు విద్యార్థులు డిబ ర్ అయ్యారని coe ఒక ప్రకటనలో తెలిపారు.

# అభివృద్ధి మరచిన నేతలు.

**-తెలంగాణ తెలుగు దేశం పార్టీ రాష్ట్ర యువ నాయకులు కాసాని వీరేశ్ ముదిరాజ్..**

**హైదరాబాద్,విశాల భారతి:** ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డ తర్వాత కూడా పరిగి నియోజక వర్గం అభివృద్ధిలో వెనుక బడిందని తెలంగాణ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువనాయకులు కాసాని వీరేష్ ముదిరాజ్ అన్నారు. నియోజకవర్గ నేతలు అభివృద్ధిని మార్చారని విమర్శించారు.సోమవారం

పరిగి మండలం ఖుధావంద్ పూర్, లఖ్నా పూర్ గ్రామాల్లో కాసాని వీరేష్ పర్యటించి గ్రామస్తులతో మాట్లాడారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడినా పల్లెల్లో అభివృద్ధి అంతంత మాత్రమే ఉందన్నారు. మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రం కాస్త అప్పుల రాష్ట్రంగా మారిపోయిందని విమర్శించారు.బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చాక వారి స్వంత కుటుంబాలు మాత్రమే అభివృద్ధి చెందాయి తప్ప ఎవరు అభివృద్ధి చెందలేదన్నారు.రాబోయే ఎన్నికలలో తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం ఖుదావంద్ పూర్ గ్రామంలో వీర హనుమాన్ దేవాలయం పున్నిర్మాణం కోసం ఒక లక్ష రూపాయలు, లఖ్నా పూర్ గ్రామంలో హనుమాన్ దేవాలయ ధ్వజ స్తంభ ప్రతిష్ఠాపనకై మరో లక్ష రూపాయలు విరాళం ప్రకటించి అందజేశారు



## కుల, ఆదాయ పత్రాల కోసం ఎమ్మార్వో ను ప్రశ్నించిన బీసీ లోన్ లబ్ధిదారులు

**సుల్తానాబాద్ - విశాలభారతి :** పెద్దపల్లి జిల్లా సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని మీసేవ కేంద్రాల వద్ద వినియోగదారులు కుల, ఆదాయ పత్రాల కోసం పడిగాపులు కాస్తున్నారు. ఈనెల 20న చివరి తేదీ కావడంతో లబ్ధిదారులు ఎమ్మార్వో కార్యాలయానికి పరుగులు తీశారు. 20 రోజులు గడిచిన మీసేవ కేంద్రాల్లో కుల, ఆదాయ పత్రాలు రావట్లేదని తహసిల్దార్ కార్యాలయంలోకి వెళ్లి ఎమ్మార్వో ను ప్రశ్నించారు. దానికి బదులుగా ఎమ్మార్వో సమాధానమిస్తూ.. సైట్ సరిగ్గా రావడంలేదని వీలైనంత త్వరగా కుల, ఆదాయపత్రాలు వచ్చేలా చూస్తామని హామీ ఇచ్చారు. లబ్ధిదారులు గడువులోగా దరఖాస్తు చేయకపోతే ప్రభుత్వం నుండి వచ్చే లక్ష రూపాయల ఆర్థిక సహాయం రాదని లబ్ధిదారులు ఆవేదన చెందుతున్నారు.

## హాస్టల్ లో డిగ్రీ విద్యార్థిని ఆత్మహత్యా

**ఆర్మూర్ - విశాలభారతి :** ఆర్మూర్ పట్టణ కేంద్రంలోని షెడ్యూల్ కులాల బాలికల హాస్టల్లో ఆదివారం సాయంత్రం మెండోరా గ్రామానికి చెందిన గోలి మౌనిక ఆత్మహత్య చేసుకోవడం తీవ్ర కలకలం రేపింది. ఆర్మూర్ లోని నరేంద్ర మహిళా కళాశాలలో చదువుకుంటూ ఆర్మూర్ షెడ్యూల్ కులాల వసతి గృహంలో ఉంటూ చదువుకున్న తరుణంలో, ఆదివారం సాయంత్రం భోజనం చేసే సమయం లో విద్యార్థులతో కలిసి భోజనాన్ని తీసుకొని తన రూమ్ లోకి వెళ్లి గడియ వేసుకొని తీయకపోగా హాస్టల్ విద్యార్థులు సిబ్బంది అప్రమత్తమై గది తలుపులు పగలగొట్టి చూడరా మౌనిక ఉరివేసుకొని కనబడింది హాస్టల్ సిబ్బంది హాస్పిటల్ కు తరలించారు, అప్పటికే మృతి చెందింది ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# రాజకీయాల్లో సంజయ్ నిప్పు

- కర్ణాటక ఎన్నికల్లో కాంగ్రెస్ కు కేసీఆర్ డబ్బులు పంపాడు
- సంజయ్ పై అవాకులు, చవాకులు పేలితే కబర్దార్
- సంగప్ప బీజేపి అధికార ప్రతినిధి



**హైదరాబాద్-విశాల భారతి:** బండి సంజయ్ ను విమర్శించే స్థాయి పొన్నం ప్రభాకర్ ప్రభాకర్కు లేదని బిజెపి రాష్ట్ర అధికార ప్రతినిధి సంఘం అన్నారు టిఆర్ఎస్ కు మేలు చేసేందుకే పొన్నం బండి సంజయ్ పై విమర్శలు చేశారని ఆయన ఆరోపించారు రాజకీయాల్లో గండి సంజయ్ నిప్పు అని మచ్చలేని నాయకుడని సంగప్ప అన్నారు. కెసిఆర్ ను ఫామ్ హౌజ్ నుంచి బయటకు లాక్కొచ్చిన ఘనత బండి సంజయ్ దనీ ఆయన చెప్పారు. కర్ణాటకలో గెలవగానే తెలంగాణలో గెలుస్తాం అనీ కాంగ్రెస్ కల కంటోందని ఆయన అన్నారు. అందుకే బీజేపీని బద్నాం చేయాలని కాంగ్రెస్ కంకనం కట్టుకున్నదనీ సంగప్ప చెప్పారు. పొన్నం ప్రభాకర్ సంగతికరీంనగర్ ప్రజలకు బాగా తెలుసనీ ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ కు ఆర్థికంగా కెసిఆర్ సహాయం చేస్తున్నారనీ సంగప్ప విమర్శించారు. బండి సంజయ్ ను విమర్శించెంత స్థాయి పొన్నంకు లేదు.. బండి సంజయ్ పాదయాత్ర వల్ల బీఆర్ఎస్ పునాదులు కదిలినాయని సంగప్ప వివరించారు. బీఆరెస్ ను ఎదుర్కొనే శక్తి కేవలం బండి సంజయ్ నాయకత్వం లోని బిజెపి కి మాత్రమే ఉందని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ టికెట్లను కెసిఆర్ ప్రకటిస్తారనీ, ఖర్చులు కూడా ఆయనే చూసుకుంటారని ఆరోపించారు. బీజేపీ అధికారాన్ని అడ్డుకోవడానికి కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ప్రయత్నాలు చేస్తున్నాయనీ ఆయన దుయ్యబట్టారు. బండి సంజయ్ నేతృత్వంలో తెలంగాణలో బీజేపీ అధికారంలోకి రావడం ఖాయం అని సంగప్ప జోస్యం చెప్పారు. ఈ ప్రెస్ మీట్ లో మరో అధికార ప్రతినిధి విఠల్ పాల్గొన్నారు.

## పివైఎల్ జిల్లా 8వ మహాసభను జయప్రదం చేయండి



**నూతనకల్ - విశాలభారతి :** జూన్ 22 వ సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగే ప్రగతిశీల యువజన సంఘం (పివైఎల్ ) జిల్లా 8 వ మహాసభను జయప్రదం చేయాలని ఆ సంఘం జిల్లా నాయకులు వీరబోయిన రమేష్ పిలుపునిచ్చారు. నూతనకల్ మండల కేంద్రంలో (పివైఎల్ )జిల్లా మహాసభ కరపత్రాన్ని ఆవిష్కరించి తను పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఉద్యోగాలు వస్తాయనుకున్న యువత ఆశలు అందనీ ద్రాక్ష పండులా మారింది సంవత్సరాల తరబడి కోచింగ్ సెంటర్లలో చదువుకొని నోటిఫికేషన్ పడ్డప్పుడు పరీక్ష రాస్తే దళారులు పరీక్ష పేపర్లు ముందే అమ్ముకొని కోట్లు సంపాదించుకున్నారు.

నిరుద్యోగ బతుకులు చీకటిమయంగా మారాయి. దీని కారణ0 ప్రభుత్వం కాదా? ప్రభుత్వ శాఖలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేస్తారని అసెంబ్లీ సాక్షి గా చెప్పిన ముఖ్యమంత్రి మాటలు ఏమయ్యాయి.1 లక్ష 92,000 వేల ఉద్యోగాలు ఎందుకు భర్తీ చేయడం లేదు నిరుద్యోగుల జీవితాలతో ఎందుకు చెలగాటం ఆడుతున్నారు అని అన్నారు. సంక్షేమ పథకాల పేరుతో పేదలను మభ్యపెడుతున్నారు. ఒక్క సారి అధికారం వస్తే వారికి తర తరాలకు సరిపోయే డబ్బును పోగేసుకుంటున్నారు .

నేటి పాలకులు కాంట్రాక్టర్లు, వ్యాపారవేత్తలు, రియల్ ఎస్టేట్ బ్రోకర్స్, ఇసుక మాఫియాదారులుగా మారి పాలనను అవినీతి మాయం గా చేశారు. ఇలాంటి పరిస్థితులలో యువత మేల్కొనాలి పాలకుల పన్నాగ0 తీప్పి కొట్టాలి .యువత ప్రశ్నించే గుర్తుగా తయారవ్వాలి అసమానతలు లేని సమాజం కోసం పని చేయుటకు ముందుకు రావాలి. త్వరలో అసెంబ్లీ ఎన్నికలు రాబోతున్నాయి కదా వాగ్దానాలను ఎందుకు అమలు చేయలేదు.అని ప్రశ్నిద్దాం అని ఆయన అన్నారు.యువత పెద్దఎత్తున పాల్గొని ఈ మహాసభను జయప్రదం చేయాలి అని పిలుపు నీచ్చారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా నాయకులు దేశోజు మధు,సైదులు,సంజీవ,మల్లేష్, ఉప్పలయ్య,వెంకన్న,రెడ్డి,మల్సూర్,వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## తక్షణమే ఎస్సీ వర్గీకరణ బిల్లు చేపట్టాలి

**నూతనకల్ - విశాలభారతి :** ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాల్సిన బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని ఎంఎస్పీ ఉమ్మడి నల్గొండ జిల్లా ఇంచార్జ్ కందుకూరి సోమయ్య డిమాండ్ చేశారు. సోమవారం నూతనకల్ మండల కేంద్రంలో ఎమ్మెస్సార్ తుంగతుర్తి నియోజకవర్గం ఇంచార్జ్ పాల్వాయి బాలయ్య అధ్యక్షతన ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి, ఎమ్మెస్ఎఫ్ సన్నాక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ చట్టబద్ధత సాధన,మహాజన రాజ్య స్థాపనకై, ఎమ్మెస్పి బలోపేతం లక్ష్యంగా జూలై రెండో వారంలో జరగబోయే ఛలో హైదరాబాద్ భారీ బహిరంగ సభ విజయవంతంకై అహర్నిశలు కష్టపడి పనిచేయాలని, ఎస్సీ వర్గీకరణ అంశంపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్య ధోరణికి వ్యతిరేకంగా పోరాటం సాగించాలని అన్నారు. చలో హైదరాబాద్ విజయవంతనికి నియోజకవర్గ స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేశారు. ఈనాటి కార్యక్రమంలో

చిప్పలపల్లి సోమశేఖర్ మాదిగ. కందుకూరు శ్రీను మాదిగ,ఎంఎస్పి తుంగతుర్తి కో కన్వీనర్ బొజ్జ సైదులు మాదిగ, ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి బోడ సునీల్ మాదిగ,నల్గొండ జిల్లాఇన్చార్జి పోలేపాక అంజయ్య,మాదిగ తుంగతుర్తి ఎంఎస్పి సీనియర్ నాయకులు పాల్వాయి పరశురాములు మాదిగ,కొండగడుపుల శ్రీను మాదిగ,తుంగతుర్తి మండల ఇన్చార్జ్ చెడుపాక గంగరాజు మాదిగ,ఎంఎస్పీ సీనియర్ నాయకులు పాల్వాయి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయం




**చిట్యాల - విశాలభారతి :** పర్యావరణ పరిరక్షణే ప్రభుత్వ ధ్యేయం అని మున్సిపాలిటీ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి అన్నారు.తెలంగాణ దశాబ్ది ఉత్సవాలో భాగంగా సోమవారం నాడు తెలంగాణ హరితోత్సవాన్ని చిట్యాల పట్టణంలోని రైతు వేదిక వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి పాల్గొని రైతు వేదిక పక్కనున్నటువంటి నర్సరీలో మొక్కలు నాటడం జరిగింది. అనంతరము శివనేని గూడెం 1వ వార్డు లో పురపాలక సంఘం పట్టణ ప్రకృతి వనరులను ఏర్పాటు చేయుటకు కేటాయించిన ప్రభుత్వ భూమి నందు మొక్కలు నాటడం జరిగింది. అనంతరం మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు తర్వాత ప్రభుత్వము అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్నటువంటి హరితోత్సవం ద్వారా చెట్లు నాటి పచ్చదనం పరిశుభ్రతకు నాంది పలికిన ప్రభుత్వము తెలంగాణ ప్రభుత్వం అని కొనియాడారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జడల ఆది మల్లయ్య,మున్సిపల్ వైస్ చైర్మన్ కూరెళ్ల లింగస్వామి, మున్సిపల్ కమిషనర్ మందడి రామదుర్గారెడ్డి, కౌన్సిలర్స్ కోనేటి కృష్ణ,జిట్టా పద్మ బొందయ్య,బెల్లి సత్తయ్య, కోఆప్షన్ సభ్యులు రుద్రవరం పద్మ యాదయ్య,పిఏసిఎస్ వైస్ చైర్మన్ మెండే సైదులు, నాయకులు పొన్నం లక్ష్మయ్య, జగిని బిక్షం రెడ్డి,జిట్టా చంద్రకాంత్, సిలివేరు శేఖర్,

గంట్ల శ్రీనివాస్ రెడ్డి, శీలా సత్యనారాయణ, రంగా వెంకన్న,చిత్రగంటి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు




## మొక్కలు నాటి భావి తరాల కు ప్రాణ వాయువు అందించాలి.

**మోతె - విశాలభారతి :** మొక్కలు నాటి భావి తరాల కు ప్రాణ వాయువు ను అందించాలని జడ్పీటిసి పందిళ్ల పల్లి పుల్లారావు యం పి పి ముప్పాని ఆశ శ్రీకాంత్ రెడ్డి లు అన్నారు. సోమవారం మోతె మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో దశాబ్ది వేడుకల సందర్భంగా మొక్కలు నాటిన అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన గొప్ప కార్యక్రమం హరిత హారం తో ప్రతి గ్రామం లో ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షణ చేసి అడవుల శాతం అధికంగా పెంచాలని కోరారు రాష్టం లో ఎక్కడ లేని విధంగా మోతె మండలాన్ని హరిత తోరణం గా చేసి పచ్చదనం తో పాటు పరిసరాల పరిశుభ్రత ను కాపాడాలని తెలిపారు ఈ కార్యక్రమం లో మండల ప్రత్యేక అధికారి తిరుపతయ్య డి ఆర్ డీ ఏ అంబడ్స్ మెన్ లచిరాం నాయక్ తహశీల్దార్ పి యాదగిరి యం పి డి ఓ వెంకటా చారి యస్ ఐ మహేష్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి నాగరాజు యం పి ఓ హరీసింగ్ ఏ పి ఒ మహేష్ ఈ సి శ్రీ హరి టి ఏ లు సురేష్ మధు ఐ కె పి మహిళలు రమణమ్మ గీత మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.



**సీఎం కేసీఆర్ ను కలిసిన నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ని సెక్రటేరియట్ లో నకిరేకల్ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య మర్యాద పూర్వకంగా కలిశారు, ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పెండింగ్ పనులకు నిధులు మంజూరు చేయాలని సిఎం కేసీఆర్ ను కోరారు, సిఎం కేసీఆర్ సానుకూలంగా స్పందించి నిధులు మంజూరు చేస్తామని తెలిపినట్లు ఎమ్మెల్యే చిరుమర్తి తెలిపారు..




## బంచరాయితండ లో అంబరానటిన రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**మహబూబాబాద్ - విశాల భారతి :** మహబూబాబాద్ జిల్లా కురవి మండలం బంచరాయితండలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఆధ్వర్యంలో జనం గుండెల్లో ఉండే జననేత ప్రియతమ నాయకుడు రాహుల్ గాంధీ యొక్క జన్మదిన వేడుకలు ఎంతో వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షులు లూనావత్ కృష్ణ మాట్లాడుతూ.. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ గతంలో ఎంతో అభివృద్ధి కార్యక్రమాలు చేసినటువంటి ఘనత కాంగ్రెస్ పార్టీకి దక్కిందని, రాజీవ్ గాంధీ ప్రవేశపెట్టినటువంటి టెక్నాలజీ వ్యవస్థ ఈరోజు కూడా ఆరోజు చేసినటువంటి టెక్నాలజీని వాడుకోవడం జరుగుతుందన్నారు. ప్రాజెక్టులు, ఇందిరమ్మ ఇల్లులు, గరీబీ హటావో అనే నినాదంతో బడుగు బలహీన వర్గాలకి చేయూతనివ్వడం జరిగిందని అన్నారు. అదేవిధంగా కుల మతాలకి అతీతంగా ప్రతి ఒక్కరికి కూడా దగ్గరగా ఉంటూ కాంగ్రెస్ పార్టీని రాహుల్ గాంధీ ముందుకు తీసుకుపోవడం జరుగుతుంది. రేపు రాబోయే రోజుల్లో సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి అఖండ విజయం తేవాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులను కాంగ్రెస్ పార్టీ నాయకులని ప్రజలని వేడుకోవడం జరుగుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో లూనావత్ చందు, శంకర్, సీతారాం సాదు, లింగు, సేట్యి, రాంబాబు, వీరన్న, హర్జున్, సీరి, శేఖర్, గోపా, భీమా, బాల్ సింగ్, మోహన్, బద్రు, దామోదర్, కళ్యాణ్, అనిల్, జివన్, అరవింద్, వేంకన్న, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# గుప్త నిధి తవ్వకాల కలకలం..



**నిజామాబాద్ బ్యూరో- విశాల భారతి :** నిజామాబాద్ జిల్లాలో గుప్త నిధి తవ్వకాలు కలకలం రేపుతున్నాయి. ఈ నేపథ్యంలో నిజామాబాద్ జిల్లా గోపన్ పల్లి గ్రామానికి చెందిన ఇందూర్ గంగాధర్ గుప్త నిధుల కోసం సోమవారం తవ్వకాలు చేపట్టినట్టు రూరల్ ఎస్సై లింబాద్రి తెలిపారు. ఇందూర్ గంగాధర్ గుప్తనిధి కోసం తవ్వకాలు చేపడుతున్నాడని పక్కా సమాచారం తెలుసుకున్న పోలీసులు నిందితున్ని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. నిందితున్ని పట్టుకొని కేసు నమోదు చేసినట్లు రూరల్ ఎస్ఐ లింబాద్రి వివరించారు. అంటరానితనం, మాయలు, మంత్రాలు, గుప్తనిధి తవ్వకాలను వంటి కార్యక్రమాలు చేపట్టవద్దని పోలీస్ యంత్రాంగం గతంలో ఎన్నో అవగాహన కార్యక్రమాలు చేపట్టింది. కానీ మూఢనమ్మకాలను విడనాడాలని పోలీసులు చెప్తున్నా ప్రజలు పెడ చెవిన పెట్టుకుంటున్నారు. సాంకేతికంగా పరుగులు పెడుతున్న పోటీ ప్రపంచంలో ఇప్పటికీ మూఢనమ్మకాలను నమ్ముతూ ప్రజల జీవిస్తున్నారంటే సమాజం ఏ రీతిలో ఉందని ప్రశ్న ఉత్పన్నం అవుతుంది. మూఢనమ్మకాల ను విడనాడి బాల్య వివాహాలు, గల్ఫ్ ఏజెంట్ల చేతిలో మోసపోవడం, గుప్త నిధుల తవ్వకాలు, వంటి కార్యక్రమాలు చట్టరీత్యా నేరం అవుతుంది. అందుకే ప్రతి ఒక్కరు విద్యను అభ్యసిస్తే మూఢనమ్మకాలు తొలగిపోయి నిజజీవితంలో జీవిస్తారని, కష్టపడి పని చేసుకుంటారని పోలీసులు సైతం పేర్కొంటున్నారు.

## కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ ను రెగ్యులరైజ్ చేయాలి

**మునగాల - విశాలభారతి :** కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ స్కూల్ ముందట నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కామల్ల నవీన్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 476 కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాలు ఉన్నాయి. వీటిల్లో పని చేస్తున్న నాన్ టీచింగ్ వర్కర్స్ కు కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత లేదని పని గంటల భారం ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కలవకుంట్ల చంద్రశేఖర రావు ఎన్నికల్లో కాంట్రాక్టు అవుట్ సోర్సింగ్ వర్కర్లను పర్మినెంట్ చేస్తామని హామీ ఇచ్చి మొన్న కొత్త సచివాలయం ప్రారంభోత్సవ సందర్భంగా ప్రకటించిన పర్మినెంట్ జాబితాలో కేజీబీవీ నాన్ టీచింగ్ వర్కర్స్ లేకపోవడం తీవ్ర అన్యాయం అని అన్నారు. కస్తూర్బా గాంధీ విద్యాలయాలలో పనిచేస్తున్న వర్కర్లు కుటుంబాలకు దూరంగా అనేక కష్టనష్టాలను ఎదుర్కొని విధులు నిర్వహిస్తున్నారు. అయినా వారికి ప్రభుత్వం నుండి ఎలాంటి సదుపాయాలు అందటం లేదని అన్నారు. తక్షణమే కేజీబీవీలల్లో పని చేస్తున్న నాన్ టీచింగ్ వర్కర్లను అందరిని రెగ్యులరేషన్ చేయాలని కనీస వేతనం 27000 రూపాయలు అందజేయాలని, వీక్లీ ఆప్ లు అమలు చేస్తూ పిఎఫ్, ఈఎస్ఐ సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి రజిత, ఎన్ ధనలక్ష్మి, ఎం సరోజన, ఎల్ సుజాత, జి నాగమ్మ, కె నాగమణి, ఎం మౌనిక, వి నాగమణి, ఎస్ మాధవి తదితరులు పాల్గొన్నారు.

# మొక్కలే మానవ మనుగడకు జీవనాధారం

**నల్లగొండ - విశాలభారతి :** మొక్కలే మానవ మనుగడకు జీవనాధారమని, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని నల్లగొండ డిఎస్పి వరాల నరసింహారెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం హరితోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. నల్గొండ డీఎస్పీ కార్యాలయం, టూ టౌన్ సర్కిల్ కార్యాలయం, టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఆయా స్టేషన్ల అధికారులు మొక్కలు నాటి మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం తీసుకున్న హరితహారం లో భాగంగా పోలీస్ స్టేషన్లలో సైతం మొక్కలు నాటే కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ అపూర్వరావు గారి ఆదేశాల మేరకు విరివిగా మొక్కలు నాటడం జరిగిందన్నారు. మొక్కలు నాటడంతో పాటు సంరక్షించడం వల్ల ఆహ్లాదం పెంపొందడంతో పాటు మానవుల జీవన ప్రమాణ స్థాయి కూడా పెరుగుతుందన్నారు. భూమి మీద ఉన్న అన్ని ప్రాణులకు కూడా ఆక్సిజన్ అందించడంలో మొక్కలు ఎంతగానో దోహద పడతాయన్నారు. నల్లగొండ డివిజన్ పరిధిలో అన్ని పోలీస్ స్టేషన్లలో మొక్కలు నాటడం జరిగిందన్నారు. కార్యక్రమంలో 2 టౌన్ సీఐ పసుపులేటి నాగ దుర్గ ప్రసాద్, ట్రాఫిక్ సిఐ చీర్ల శ్రీనివాస్, నార్కట్ పల్లి సిఐ శివరాం రెడ్డి, నల్లగొండ టూ టౌన్ ఎస్ఐ ఏమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, నార్కట్ పల్లి ఎస్సై సైదా బాబు, చిట్యాల ఎస్ఐ ఇరుగు రవికుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## చెట్లు ఉంటేనే మనుగడ..

**హైదరాబాద్,విశాల భారతి:** చెట్లు ఉంటేనే మనుగడ ఉంటుందని టీఎన్జీవో యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ సయ్యద్ ముజుదిల్లా హుస్సేన్ (ముజీబ్) అన్నారు. హరితహారం లో ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు.తెలంగాణ దశాబ్ది ఉత్సవాలు సందర్భంగా సోమవారం ముజీబ్ ఆధ్వర్యంలో నాంపల్లి పబ్లిక్ గార్డెన్స్ యూనిట్ లో హరితహారం కార్యక్రమం ఉద్యోగుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో హనుమంతరావు, ఐ.ఏ.ఎస్. కమిషనర్ హార్టికల్చర్ డిపార్ట్మెంట్, సరోజినీ దేవి, జాయింట్ డైరెక్టర్, హార్టికల్చర్ డిపార్ట్మెంట్, శ్రీనివాసరావు, వ్యవస్థాపకులు, సిటీ ఆఫ్ టెర్రస్ గార్డెన్ మరియు జిల్లా కార్యవర్గ సభ్యులు, యూనిట్ సభ్యులు హాజరై మొక్కలు నాటి మాట్లాడారు.10 సంవత్సరాల పాలనలో తెలంగాణ సాధించిన ప్రగతిని క్లుప్తంగా వివరించారు. హరితహారం కార్యక్రమం తర్వాత పబ్లిక్ గార్డెన్ నుంచి అమరవీరుల స్తూపం వరకు పాదయాత్ర గా వెళ్లి నివాళులర్పించారు.



# కుటుంబ సంక్షేమ నిధి పథకం లో సభ్యులు చెరాలి



**నడిగూడెం - విశాలభారతి :** తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాష్ట్ర శాఖా ఏర్పాటు చేసిన కుటుంబ సంక్షేమ నిధి పథకం లో సభ్యులు చెరాల్సిందిగా టియస్ మోడల్ స్కూల్ లో ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులతో సోమవారం భోజన విరామం సమయంలో టియస్ యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కుటుంబ సంక్షేమ నిధి పథకం యొక్క ఫలాలను వివరించారు. ఈ పథకంలో సభ్యులుగా చేరడానికి అర్హతలు యూటీఎఫ్ సభ్యులు అయి ఉండాలి. మొదటి సంవత్సరం ప్రతి సభ్యుడు ఫిక్స్డ్ డిపాజిట్ క్రింద ఒక వెయ్యి రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది. ఇది రిఫండబుల్ రెండు వందల రూపాయలు సంక్షేమ నిధి పథకంలో సభ్యులుగా చేరడానికి సభ్యత్వ రుసుము క్రింద చెల్లించాల్సి ఉంటుంది. రెండు వందల రూపాయలు టీఎస్ యూటీఎఫ్ మాస పత్రిక చందా క్రింద చెల్లించాల్సి ఉంటుంది. మొత్తం మొదటి సంవత్సరం పద్నాలుగు వందల రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది.ఆ తరువాత కేవలం సంవత్సరం నకు ఒక సారి ముప్పై రూపాయలు చెల్లించి రెన్యువల్ చేసుకోవాలి, అలాగే సంవత్సరంకు ఒక సారి కేవలం రెండు వందల రూపాయలు మాస పత్రిక చందా క్రింద చెల్లించాల్సి ఉంటుంది. మన రాష్ట్రంలోని కుటుంబ సంక్షేమ నిధి పథకంలో ఉన్న సభ్యులు దురదృష్టవశాత్తు ఆకస్మిక మరణం కానీ సాధారణ మరణం కానీ సంభవించినప్పుడు సంఘీభావంగా ఒక వంద రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది అని తెలిపారు. మరణం సంభవించిన కుటుంబ సభ్యులకు మాత్రం మన కుటుంబ సంక్షేమ నిధి పథకం నుండి ఐదు లక్షల రూపాయలు వెంటనే పదఐదు రోజుల్లో చెల్లించి ఆర్థిక భరోసా ఇస్తున్నారు. ఈ పథకం జులై ఒకటో తారీకు నుండి అమలులోకి వస్తుంది అని అన్నారు. మండల పరిధిలోని అన్ని యాజమాన్యంలోని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు సభ్యులుగా చేరి ఒక్కరి కోసం అందరూ అందరీ కోసం ఒక్కరూ ఆర్థిక భరోసా కలిగించే విషయం వివరించారు. ఇట్టి పథకం యొక్క ఫలాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం ప్రభుత్వం చిత్తశుద్ధితో ఆలోచనలు చేసి మోడల్ స్కూల్ బదిలీలు, ఉపాధ్యాయ పదోన్నతులు, బదిలీలు తక్షణమే చేపట్టాలని, పెండింగ్లో ఉన్న టియస్ జిఐయల్ఐ లోన్లు, జిపియఫ్ క్లైం లు పీఆర్సీ అరియర్స్, డీఏ అరియర్స్, మెడికల్ రీయింబర్స్మెంట్ బిల్లులు అన్నియు తెలంగాణ దశాబ్ది వేడుకల సందర్భంగా చెల్లించాల్సిందిగా డిమాండ్ చేశారు. ఈ కార్యాక్రమంలో టియస్ యూటీఎఫ్ మండల శాఖ అధ్యక్షుడు మోతిలాల్ నాయక్, ప్రధాన కార్యదర్శి తోడేటి బాబు మోడల్ స్కూల్ టియస్ యూటీఎఫ్ రాష్ట్ర శాఖా ఉపాధ్యక్షుడు క్రాంతి కుమార్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ షరీఫ్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విశాల భారతి

vishalabharati
Telugu Daily

మంగళవారం, హైదరాబాద్ 20 జూన్ 2023


# వైభవంగా తెలంగాణ హరితోత్సవం.



**నిజామాబాద్ బ్యూరో- విశాల భారతి.** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం హరితోత్సవ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా ప్రతి చోట విస్తృ త స్థాయిలో మొక్కలు నాటారు. జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు బాల్కొండ నియోజకవర్గం పరిధిలోని మెండోరా,మోర్తాడ్, మండలాల్లో హరితోత్సవంలో పాల్గొనగా, ప్రజా ప్రతినిధులు వివిధ శాఖ అధికారులు భాగస్వాములు అయ్యారు. ముందుగా మెండోరా మండలంలోని పోచంపాడు గ్రామంలో గల శ్రీరామ్ సాగర్ ప్రాజెక్టు దివాభావంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను పురస్కరించు కుని ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసిన తెలంగాణ దశాబ్ది సంపద వనరులు క్షేత్రస్థాయిలో అధికా రులు విద్యార్థులు, మహిళా సంఘాల, ప్రతినిధులతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం మోర్తాడ్ మండలం దుంపల గ్రామ పరిధిలోని రిజర్వ్ ఫారెస్ట్ అడవి భూముల్లో డీఎఫ్ వికాస్ మీనా తో కలిసి వివిధ రకాల మొక్కలను పెద్ద ఎత్తున నాటారు. ఈ కార్యక్రమంలో కృష్ణవేణి టాలెంటెడ్ స్కూల్ కు చెందిన విద్యార్థులు భాగస్వాములు కాగా వారికి హరితహారం కార్యక్రమం గురించి అడవిశాఖ అధికారులు వివరించారు. హరితహారం ద్వారా రాష్ట్రంలో పెంపొందించబడిన అటవీ విస్తీర్ణం, విస్తృతస్థాయిలో పెరిగిన పచ్చదనం గురించి తెలియజేశారు. ఈ మేరకు పూర్తి వివరాలతో కూడిన ఫ్లెక్సీలను సైతం ఏర్పాటు చేశారు. 2014 ముందు నెలకొని ఉన్న పరిస్థితులను, ప్రస్తుతం ఉన్న పరిస్థితులను, వృద్ధి చెందిన అడవి వనరుల గురించి శాటిలైట్ ఉపగ్రహ చిత్రల ద్వారా వివరించడం విద్యార్థులను ఆకట్టుకున్నాయి. ప్రతి ఒక్కరు మొక్కలను నాటి వాటిని సంరక్షించాల్సిన ఆవశ్యకత గురించి కలెక్టర్ నొక్కి చెప్పారు. హరితహారం కార్యక్రమాన్ని పర్యవేక్షణ వ్యవస్థ ద్వారా నిర్వహిస్తుండడంతో చేకూరిన ప్రయోజనాలు, రాష్ట్రానికి వరించిన అవార్డుల గురించి విద్యార్థులకు తెలియజేశారు. మండుటెండను సైతం లెక్క చేయకుండా అధికారులు ప్రజాప్రతిని ఎంతో ఉత్సాహం గా కార్యక్రమంలో పాల్గొన్నారు. ర్యాలీలుగా ఆయా గ్రామాల్లో నర్సిరీలను, పల్లె ప్రకృతి వనాలు, బృహత్ పల్లె ప్రకృతి వనాలు,సందర్శిస్తూ కాళీ ప్రదేశాల్లో విరివిగా మొక్కలు నాటారు. పల్లె ప్రకృతి వనాలు నర్సరీల వద్ద రంగవల్లులు వేసి పూలదండలు, మామిడి ఆకు తోరణాలు, అలంకరణ చేశారు. కలెక్టర్ వెంట ఆర్డీఓ చందర్, డిసిఓ సింహాచలం, ఎఫ్డిఓ భవాని శంకర్ తదితరులు ఉన్నారు.

# బందో బస్త్ నడుమ ఇంటి పట్టాల పంపిణీ

**మోతె - విశాలభారతి :** సోమవారం మోతె మండల తహశీల్దార్ కార్యాలయం లో పోలీసుల బంధో బస్తు నడుమ రెండు పడకల ఇంటి పట్టాలు పంపిణీ చేశారు మండల పరిధిలోని అప్పన్న గూడెం విబాళ్ళ పురం గ్రామాలలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల లబ్ది దారులకు పోలీసుల బందొబస్థు తో అప్పన్న గూడెం గ్రామంలో నలభై మందికి విభళ్ళ పురం గ్రామంలో నలభై మంది లబ్ధిదారులను ఎంపిక చేసి ఇంటి పట్టాలు పంపిణీ చేసినట్లు తహశీల్దార్ పి యాదగిరి చెప్పారు. ఇటీవల విభళ్ల పురం అప్పన్న గూడెం గ్రామాలలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ను పంపిణీ చేయడం లేదని ధర్నాలు రాస్తారోకోలు నిర్వహించడంతో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమం యం పి టి సి సంద్ర పద్మ మధు సర్పంచు లు శ్యామ లేటి కోటేష్ ఏపూరి వీరాస్వామి సి.ఐ పివి రాఘవులు ఎస్ఐ లు మహేష్ లోకేష్ తదితులున్నారు.





## మొక్కలు నాటిన మున్సిపల్ చైర్ పర్సన్

**ఆర్మూర్ - విశాలభారతి :**తెలంగాణ దశాబ్ది ఉత్సవాల భాగంగా హరితోత్సవం అనే కార్యక్రమంలో సోమవారం రోజున మున్సిపల్ చైర్ పర్సన్ పండిత్ వినీత పవన్ మొక్కలు నాటారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఫారెస్ట్ డిపార్ట్మెంట్ మొక్కలు నాటే కార్యక్రమాన్ని పటిష్టాత్మకంగా తీసుకోవడం జరిగిందని తెలిపారు, ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి ఆకుపచ్చ తెలంగాణను చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్ పర్సన్ షేక్ మున్న, స్థానిక కౌన్సిలర్ ఇంతియాజ్ ,మరియు తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.



# బంగారు భవిష్యత్తు కోసం మొక్కలు నాటుదాం.

**గుర్రంపోడు - విశాలభారతి** బంగారు భవిష్యత్తు కోసం మొక్కలు నాటుదామని పాశంవారి గూడెం సర్పంచ్ పాశం అలివేలమ్మ

బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు పాశం గోపాల్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోనే ఏ రాష్ట్రంలో లేనివిధంగా హరితహారంలో లక్షలాది మొక్కలను నాటి బీడువారిన భూములను పచ్చదనంతో కలకళలాడే విధంగా అభివృద్ధి చేసిన ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్ కే దక్కిందన్నారు. మొక్కలను నాటి ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా పెంచాలని, తద్వారా వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు సమృద్ధిగా చేతి కంది రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనిస్తుందన్నారు. గతంలో ఇచ్చిన మాదిరిగానే ఈ ఏడాది కూడా గ్రామాల్లో అధికారుల నిర్ధారణ ప్రకారము పండ్లు, నీడనిచ్చే మొక్కలను పంపిణీ చేస్తామన్నారు. గ్రామాల్లో ప్రతీ నాలుగు అడుగులకు ఒక మొక్కను నాటే విధంగా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. అదే కాకుండా రాష్ట్రంలో సబ్బండ వర్గాల కోసం తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రారంభించి అమలు చేస్తుందన్నారు. బంగారు తెలంగాణ కోసం నిరంతరం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్ గారికి మరోసారి మీ అందరి ఆశీర్వాదం ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాశం వారి గూడెం సర్పంచ్ అలివేలమ్మ. గ్రామ పంచాయతీ కార్యదర్శి నవత. వార్డ్ మెంబర్ ఇద్దెమ్మ. అందుగుల అంజయ్య. పాశం మాధవరెడ్డి పాశం యాదగిరి రెడ్డి పాశం వెంకట్ రెడ్డి మరియు గ్రామ ప్రజలు గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బయ్యారం మండలానికి సీతారామ ప్రాజెక్టు జలాలను అందించాలి.



**మహబూబాబాద్ - విశాలభారతి :** 12శతాబ్దం లో కాకతీయులచే నిర్మించబడిన బయ్యారం పెద్ద చెరువు బయ్యారం, గార్ల మండలాల ఆకలి తీర్చే అన్నపూర్ణగా పేరుగాంచిందదని, ప్రత్యక్షంగా, పరోక్షంగా పాతివేల ఎకరాలకు సాగునీరందిస్తున్న పెద్దచెరువుపై ప్రభుత్వాలకెప్పుడూ చిన్నచూపేనని

ప్రభుత్వాలెన్ని మారినా పథకాలెన్ని పెట్టినా బయ్యారం చెరువు అభివృద్ధికి నోచుకోలేదని, బయ్యారం చెరువు మీడియం ఇ్రిగేషన్ ప్రాజెక్టు జాబితాలో చేరిందని, ఇక చెరువుకు నిధుల వరద వస్తుందని మురిపించి మూడు దశాబ్దాలు కావస్తున్నా చెరువు అభివృద్ధికి నేటికీ నయాపైసా కేటాయించిన నాధుడే లేడని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య అన్నారు. ఈరోజు బయ్యారం మండల కార్యాలయాల ముందు జరిగిన పికెటింగ్ నుద్దేశించి ఆయన ప్రసంగించారు.1997లో ఈచెరువు మీడియం ఇరిగేషన్ లోకి మారిందని ఇరిగేషన్ అధికారులు ప్రకటించగా, మీడియం జాబితాలో బయ్యారం చెరువు లేదని 2004లో ఆనాటి జిల్లా కలెక్టర్ ప్రకటించాదని,అటు ఇటు గాకుండా మిగిలిపోయిన బయ్యారం చెరువు ఇటు మైనర్ ఇరిగేషన్ కు వచ్చే మిషన్ కాకతీయ నిధులకు, అటు మీడియం ఇరిగేషన్ అయితే వచ్చే ప్రభుత్వ నిధులకు నోచుకోకుండా పాలకుల నిరాదరణకు గురవుతుందని, ఒక్కసారి నిండితే రెండు పంటలు పండే స్తితి నుండి ఇప్పుడు రెండు సార్లు నిండినా ఒక్క పంటకు గ్యారెంటీ లేని స్తితికి చేరుకొందని అన్నారు. కాల్వలు పూర్తిగా శిధిలమై చెరువులో నీరు పంటచేలకు అందకుండా వృధాగా ఏటి పాలౌతున్నది. రైతుల పన్నుల ద్వారా జమవుతున్న ఓ.యం నిధులను కూడా కాల్వల తాత్కాలిక మరమ్మతులకు ఉపయోగించకుండా తీరా నాట్లు మొదలైన దాకా చూసి ప్రజాప్రతినిధులు తన బినామీల ద్వారా తూతూమంత్రంగా నిండా నీళ్ళున్న కాల్వలలో జేసీపీతో లొడపెపట్టి ఆడబ్బులను కాజేస్తున్నారని అన్నారు. ఇక చెరువు నీటిని కాపాడాల్సిన ఇరిగేషన్ అధికారులు రైతులను, కాల్వలను పట్టించుకోకుండా చెరువు చేపల కాంట్రాక్టర్ ఇచ్చే కాసులకు కక్కుర్తి పడి వారుచెప్పినట్లు చేస్తున్నారని, అవకాశం వున్నా తైబంది ఇవ్వకుండా చేపలు పెరగడానికి నీళ్ళను నిల్వ వుంచటం, వ్యవసాయ సీజన్ సమీపిస్తూ పశుపక్ష్యాదులు నీటికి అల్లాడే రోజుల్లో నీటిని నిల్వచేయకుండా చేపలు పట్టడానికి వీలుగా తూములు బార్లా తెరిచి నీటిని ఏటికి వదిలేయటం చేస్తున్నారని, దీనిపై రైతులు నెత్తినోరు మొత్తుకొంటున్నా, పత్రికలు టీవీలు ఘోషిస్తున్నా, రైతులు సాక్షాత్తూ జిల్లా మంత్రికి మొరపెట్టుకున్నా ఇరిగేషన్ అధికారుల తీరు మారటం లేదంటే దీని వెనక వున్న మతలబేంటో అర్ధం చేసుకోవాలని ఆయన అన్నారు. ఇక బంగారు తెలంగాణలో సీతారామ ప్రాజెక్టు ద్వారా గోదావరి జలాల ద్వారా ఇల్లందు నియోజక వర్గం సస్యశ్యామలమవుతుందని, బయ్యారం చెరువు గోదావరి నీటితో బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ గా మారి వ్యవసాయ, పారిశ్రామిక అవసరాలు తీరుస్తుందని ఊరించినవన్నీ ఉత్త మాటలే అయ్యాయని, రోళ్ళపాడు చెరువులో స్వయాన ముఖ్యమంత్రి కేసీఆర్ శంకుస్థాపన చేసి ఏడు సంవత్సరాలు గడచినా నేటికీ నియోజక వర్గంలో ఒక్క ఎకరానికి నీళ్ళిచ్చిన పాపానపోలేదని, పైగా సీయం శంకుస్థాపన చేసిన రోళ్ళపాడు చెరువుతో సహా బయ్యారం చెరువును, గార్ల బయ్యారం మండలాలను డిజైన్ నుండి తొలగించి సుదూర మెట్ట ప్రాంతానికి నీళ్లు తీసుకెళ్ళే విధంగా డిజైన్ మార్పి పనులు చేసుకుపోతున్నా ఈప్రాంత ప్రజాప్రతినిధులు నోరు మెదపడం లేదని అన్నారు. వీరికి టికెట్ల ఆశ గెలుపు ధ్యాస తప్ప ప్రజల గోస పట్టడంలేదని, బయ్యారం ఏజన్సీలో ఎలాంటి సాగునీటి వసతులు లేక వర్షాధారంపై ఆధార పడుతున్నారని, దీనికోసం అధికారులపై, ప్రజాప్రతినిధులపై ప్రజలు వత్తిడి పెంచాల్సిన అవసరం వుందని, సుదీర్ఘ కాలంగా నిర్లక్ష్యానికి గురవుతున్న బయ్యారం చెరువు అభివృద్ధి కోసం, బయ్యారం మండలానికి సీతారామ ప్రాజెక్టు నీటిని సాధించటానికి రైతాంగం పోరాడాలని పిలుపు నిచ్చారు.పికెటింగ్ నుద్దేశించి పార్టీ సబ్ డివిజన్ కార్యదర్శి మోకాళ్ళ మురళీ క్రిష్ణ,మాజీ సొసైటీ చైర్మన్ రామగిరి బిక్షం, పార్టీ మైదాన, ఏజెన్సీ మండల కార్యదర్శులు మాధంశెట్టి నాగేశ్వరరావు, సనప పొమ్మయ్యలు ప్రసంగించారు.రెండు గంటల పాటు ఎమ్మార్వో, ఎంపీడీవో కార్యాలయాలలోకి అధికారులను, సిబ్బందిని వెళ్ళనీయకుండా అడ్డుకున్నారు. బయ్యారం ఎస్సై రమాదేవి ఆధ్వర్యంలో పోలీసులు గౌని ఐలయ్య, మోకాళ్ళ మురళీ క్రిష్ణ, సనప పొమ్మయ్య, మాధంశెట్టి నాగేశ్వరరావు, బోనగిరి మధులను అరెస్టు చేసి స్టేషన్ కు తరలించారు. ఈ కార్యక్రమంలో పి ఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి ఊకె పద్మ, పిడిఎస్యు జిల్లా కార్యదర్శి బోనగిరి మధు, పి వై ఎల్ జిల్లా అధ్యక్షుడు తుడుం వీరభద్రం, జిల్లా కార్యదర్శి బట్టు చైతన్య, ఏఐకెఎంఎస్ మండల కార్యదర్శి బానోత్ నర్సింహా, పార్టీ మండల నాయకులు మేకపోతుల నాగేశ్వరరావు, పాయం సమ్మయ్య, తొగరు కొమరయ్య, పూనెం చిన లింగన్న, సూరబాక రాంబాబు, అరెం కోటమ్మ, ప్రజా సంఘాల నాయకులు ధారావత్ మంగీలాల్, బండి ప్రభాకర్, గుండెబోయిన లింగమల్లు, మెంగు భగవాన్, కొదుమూరి వీరభద్రం, నాగేశ్వరరావు, చందా అరుణ, కుంజ నర్సమ్మ, నూతక్కి భూషణ్ రావు, చెరువు ఆయకట్టు రైతులు యార్లగడ్డ వెంకటేశ్వరరావు, పారదుగు నాగేశ్వరరావు, కొల్లి సూరయ్య, మల్లంపాటి బలరాం, కందెపునేని సుధాకర్, మాధంశెట్టి రామయ్య, బండి నర్సింహారావు, శీలం రఘుపతి, బలుసు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



## బ్రాహ్మణ వికాస సమితి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**మేడిపల్లి - విశాలభారతి :** బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో 'అఖిల బ్రాహ్మణ వికాస సమితి' ఆధ్వర్యంలో యశోద హాస్పిటల్,స్మై డెంటల్ హాస్పిటల్ వారి సౌజన్యంతో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా స్థానిక కార్పొరేటర్ కొత్త శ్రీవిద్య చక్రపాణి గౌడ్ పాల్గొని ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. అనంతరం అఖిల బ్రాహ్మణ వికాస సమితి అధ్యక్షుడు శ్రీనివాసరావు మాట్లాడుతూ బ్రాహ్మణుల అభివృద్ధి, సంక్షేమం లక్ష్యంగా 2004వ సంవత్సరంలో అఖిల బ్రాహ్మణ వికాస సమితి స్థాపించబడి,నేటి వరకు బ్రాహ్మణులకు బీమా సౌకర్యం కల్పిస్తూ, బ్రాహ్మణుల ఆరోగ్య భద్రత దృష్ట్యా వైద్య శిబిరాలు నిర్వహిస్తూ, బ్రాహ్మణ వికాసానికి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తుందని, అన్నారు.ఈ కార్యక్రమంలో అఖిల బ్రాహ్మణ వికాస సమితి ఉప అధ్యక్షులు సి ఆర్ ప్రభు,వి అనిల్ కుమార్, జనరల్ సెక్రెటరీ నంద కుమార్ జోషి,పిఆర్ఓ గురునాధరావు,జైంట్ సెక్రటరీలు, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# బంచరాయితండలో ఘనంగా హరితహారం

**మహబూబాబాద్ - విశాల భారతి :** మహబూబాబాద్ జిల్లా కురవి మండలం బంచరాయితండ గ్రామపంచాయతీ పరిధిలో జరిగిన హరితహారం కార్యక్రమంలో సర్పంచ్ శరత్ నాయక్ పాల్గొని స్మశాన వాటిక నర్సరీల వద్ద మొక్కలను నాటారు. ఈ సందర్భంగా సర్పంచ్ శరత్ నాయక్ మాట్లాడుతూ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా తెలంగాణ హరితోత్సవాన్ని ప్రభుత్వం నిర్వహించిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాలలో పట్టణాలలో 9వ విడత హరితహారంలో భాగంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమం నిర్వహించారు. ఈ విడతలో 19.29 కోట్ల మొక్కలను నాటి లక్ష్యాని నిర్దేశించారు. అన్ని సాగునీటి ప్రాజెక్టుల స్థలాల దగ్గర కాలువల వెంట పచ్చదనం పెట్టాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్ వీరన్న, పంచాయతీ కార్యదర్శి రమాదేవి, వార్డు నెంబర్లు సిరి, సక్కి, మల్టీపర్పస్ వర్కర్లు పప్పీ, వీరన్న తదితరులు పాల్గొన్నారు.



## హరితోత్సవంలో కార్పొరేటర్ హరిశంకర్ రెడ్డి.

**మేడిపల్లి - విశాలభారతి :** తెలంగాణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన తెలంగాణ హరితోత్సవం సందర్భంగా పీర్జాదిగూడ మున్సిపల్ కార్పోరేషన్ పరిదిలో జటాయువు పార్కులో మేయర్ జక్కా వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో హరితహారం ఘనంగా నిర్వహించారు.ఇందులో భాగంగా కార్పొరేటర్ దొంతిరి హరిశంకర్ రెడ్డి అధికారులతో ,విద్యార్థులతో,నాయకులతో కలిసి విరివిగా మొక్కలు నాటారు.నాటిన ప్రతి మొక్కనూ బాధ్యతగా సంరక్షించుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేయూత పథకం మున్నూరు కాపు కులస్తులకు వర్తింపచేయాలి

**చర్ల - విశాలభారతి :** తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు కొండా దేవయ్య నాయకత్వంలో రాష్ట్ర కార్యదర్శి వల్లాల ప్రసాద్ రావు ఆదేశాల మేరకు ఏదైతే రాష్ట్ర ప్రభుత్వం బీసీ కులస్తులకు లక్ష రూపాయలు లోను సౌకర్యాన్ని ఈ రాష్ట్ర జనాభాలో 23% ఉన్నటువంటి మున్నూరు కాపు కుటుంబాల వారికి కూడా వర్తింపచేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా ప్రతి తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం ఇవ్వవలసిందిగా రాష్ట్ర అధ్యక్షులు పెద్దలు కొండా దేవయ్య ఆదేశాల మేరకు చర్ల మున్నూరు కాపు మండల కమిటీ ఆధ్వర్యంలో ర్యాలీగా వెళ్లి తహసిల్దార్ కార్యాలయంలో సోమవారం వినతిపత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో చర్ల మున్నూరు కాపు మండల అధ్యక్షులు విస్సా నాగభూషణం, కార్యదర్శి గుండెపూడి భాస్కర రావు, సంఘం నాయకులు జవ్వాది రవి కుమార్, ఎడ్ల సత్తిబాబు, ఆవుల శివప్రసాద్, బండి వేణు, గాలి గోపాలకృష్ణ, ఆవుల శ్రీనివాసరావు, జవ్వాది మురళీకృష్ణ, ఆలవాల బాలు, కొండ ముక్కుల నాయుడు, పుప్పాల నరసింహారావు, పటేల్ వెంకటేశ్వరరావు, రుషి, పంజా రాజు, ఆవుల పుల్లారావు, ఎడ్ల దాసు, పరిటాల సంతోష్, రాత్నాల రత్నాల శ్రీరాంమూర్తి, ముగ్గు నాగరాజు, కర్నాటి ప్రసాద్, సంగం నాయకులు మరియు కుల పెద్దలు పాల్గొన్నారు.





# శ్రీ చైతన్య స్కూల్ నూతన బ్రాంచ్ ని ప్రారంభించిన ఎమ్మెల్యే చిరుమర్తి

**నార్కట్ పల్లి విశాల భారతి** నార్కట్ పల్లి పట్టణం లో శ్రీ చైతన్య స్కూల్ నూతన బ్రాంచ్ ని నకిరేకల్ శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యా ప్రమాణాలు పాటిస్తూ విద్యార్థులకి ఉన్నతమైన విద్యను అందించాలని యాజమాన్యానికి సూచించారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ రెగట్టే మల్లికార్జున్ రెడ్డి,ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి శ్రీ చైతన్య స్కూల్ డీజీఎం సుధాకర్, ఆర్ఐ సుజిత, ప్రిన్సిపాల్ నవనీత, కోఆర్డినేటర్లు మహేశ్వరి, సుజన్ రాథోడ్, రమేష్, నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# మహబూబాబాద్ జిల్లా మీడియా అక్రీడేషన్ కమిటీ హైకోర్టు దిక్కారణ నోటీసులు



**మహబూబాబాద్ - విశాలభారతి :** మహబూబాబాద్ జిల్లా మీడియా అక్రీడేషన్ కమిటీ ఆడిందే అట...పాడిందే పాట అవుతుంది. దేవుడ వరమిచ్చిన పూజారి ఇవ్వడు అన్నట్లు ప్రభుత్వం కల్పించే మీడియా అక్రీడేషన్స్ ఇవ్వడంలో అక్రీడేషన్ కమిటీ అబాసుపాలై తెలంగాణ ఉన్నత న్యాయ స్థానం కోర్టు మెట్లక్కింది. ప్రభుత్వం నియమాలు ఎన్ని ఉన్న జర్నలిస్ట్ సంఘాల నాయకులు వీలైనంత మంది జర్నలిస్ట్ లకు అక్రీడేషన్స్ ఇప్పించే బాధ్యత నెత్తికేత్తు కోవాల్సిందిపోయి ఈ జిల్లా జర్నలిస్ట్ నాయకులే కోర్రిలు పెట్టి వారికి అనుకూలంగా లేని వారిని, సీనియర్ ఇండిపెండెంట్ జర్నలిస్ట్ లకు అక్రీడేషన్స్ రాకుండా అడ్డుపుల్లలు వేశారు. కనీసం జర్నలిస్ట్ ట్రేడ్ యూనియన్ చట్టాలు, ప్రభుత్వ జీవోలు ఇంగ్లీష్ లో చదవరాని వారు జిల్లా అక్రీడేషన్ కమిటీలో సభ్యులు అయ్యారు. వీరికి తోడు జిల్లా పౌర సంభదాల శాఖ అధికారి తొడయ్యాడు. వీరు చెప్పిందే తప్ప జిల్లా మీడియా అక్రీడేషన్ కమిటీ చైర్మన్ అయిన జిల్లా కలెక్టర్ ఇతర సీనియర్ జర్నలిస్ట్ లు చెప్పింది కనీసం విన్న దాఖలాలు లేవు, జిల్లా కలెక్టర్ కు ఏన్నో వినతులు ఇచ్చిన బుట్ట దాఖలు అవడంతో మహబూబాబాద్ కు చెందిన మట్టూరి నాగేశ్వర్ రావు విసిగి వేసారి హైకోర్టును ఆశ్రయించారు.



## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రధాని రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

**నల్గొండ - విశాలభారతి :** కొండమల్లేపల్లి మండల ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి ఆదేశాల మేరకు గుర్రపుతండ కాంగ్రెస్ పార్టీ నాయకులు రామవత్ సేవ నాయక్ ఆధ్వర్యంలో భావి భారత ప్రధాని AICC మాజీ అధ్యక్షులు రాహుల్ గాంధీ జన్మదిన సందర్భంగా కేక్ కటింగ్ చేసి వారికి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో గుర్రపుతండ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జయరామ్, జగ్నా, బోజ్యా, పకిరా, దుర్గ, మంగి, చిలికి స్వాతి, బుజ్జి, సక్రి, జుమని, దోలి, సేవ్లి,దేవి, పుల్లి తదితరులు పాల్గొన్నారు





# 22న పటాన్ చెరుకు సీఎం కేసీఆర్

- 200 పడకల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రికి శంకుస్థాపన
- కొల్లురులో 'డబుల్ బెడ్ రూం' ఇళ్ళు ప్రారంభం
- ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి
- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి
- జిల్లా కలెక్టర్, ఎస్పీలతో కలిసి సభ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే

**పటాన్ చెరు-విశాలభారతి** దశాబ్దాల కాలంగా కాలుష్యంతో సహజీవనం చేసి అంతు చిక్కని వ్యాధులు, అనారోగ్యాలతో ఇటు ఆర్థికంగా అటు ఆరోగ్యపరమైన సమస్యలతో తీవ్ర ఇబ్బందులకు గురైన పటాన్ చెరు ప్రజలకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అలుపెరుగని కృషి మూలంగా అత్యాధునిక సౌకర్యాలు ..ఆధునిక శస్త్ర చికిత్సలతో కూడిన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి అతి త్వరలో అందుబాటులోకి రానుంది.

ఈ నెల 22వ తేదీన ఉదయం 10 గంటలకు కొల్లూరు డబుల్ బెడ్ రూమ్ లను ప్రారంభించి, అనంతరం 11 గంటలకు పటాన్ చెరు పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి పక్కన నిర్మించతలపెట్టిన సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణ పనులకు సీఎం కెసిఆర్ శంకుస్థాపన చేయనున్నారు. సోమవారం పటాన్ చెరు పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సీఎం కేసీఆర్ పర్యటన వివరాలను ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి వెల్లడించారు. పటాన్ చెరు నియోజకవర్గంలో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణానికి సంబంధించి గతంలో రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన అనుమతులు మంజూరు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం G.O. Ms. 82 జారీ చేసిందని తెలిపారు. ఆస్పత్రి నిర్మాణం కోసం 184 కోట్ల 87 లక్షల 55 వేల రూపాయల నిధులు మంజూరు కాగా, మొత్తం వ్యయంలో 25% అనగా 46 కోట్ల 21 లక్షల 88 వేల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుండగా, మిగిలిన 75% అంటే రూ.138,65,66,287/లను తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఖర్చు చేయనుందని చెప్పారు. సివిల్ వర్క్స్ నిర్మాణం, పరికరాలు, ఫర్నిచర్, ల్యాబ్‌ల సేకరణ తెలంగాణ స్టేట్ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో పనులు జరగనున్నాయని అన్నారు. తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ నియంత్రణలో 200 పడకలతో సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్వహణ కొనసాగుతుందని తెలిపారు. పారిశ్రామిక ప్రాంతంలో వెలువడే కాలుష్యం మూలంగా వచ్చే వ్యాధులను గుర్తించి అందుకు అవసరమైన వైద్య విభాగాలను, నిపుణులైన వైద్యులు ఆస్పత్రిలో అందుబాటులో ఉంటారని తెలిపారు. దీంతో పాటు ప్రధానంగా పారిశ్రామికవాడల్లో జరిగే ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని అందుకు అవసరమైన అత్యాధునిక శస్త్ర చికిత్స విభాగాలు సైతం ఇందులో ఏర్పాటు కానున్నాయని పేర్కొన్నారు. గ్రౌండ్ ఫ్లోర్ తో కలిపి మూడు అంతస్తుల్లో 93 వేల చదరపు అడుగుల విస్తీర్ణంతో ఆసుపత్రి నిర్మాణం జరుగుతుందని తెలిపారు. సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి నిర్మాణానికి సంపూర్ణ సహకారం అందించిన ముఖ్యమంత్రి కేసీఆర్, రాష్ట్ర మంత్రులు కేటీఆర్, హరీష్ రావులకు ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. శరవేగంగా ఆసుపత్రి నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రానున్నట్లు ఆయన తెలిపారు. ఆసుపత్రి శంకుస్థాపన అనంతరం అక్కడే ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ సభ ఉంటుందన్నారు. ముఖ్యమంత్రి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.







## భావితరాల మనుగడ కోసమే హరితహారం

**- బీఆర్ఎస్ నేత నీలం మధు ముదిరాజ్**

**పటాన్ చెరు-విశాలభారతి** భావితరాల మనుగడ కోసమే ముఖ్యమంత్రి కేసీఆర్ హరితహారం కార్యక్రమం చేపట్టారని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ అన్నారు. తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారంపటాన్ చెరు మండలం చిట్కుల్ గ్రామంలో హరితహారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నీలం మధు పాల్గొని మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హరితహారం కార్యక్రమంతో గ్రామ గ్రామాన పచ్చటి వాతావరణం ఏర్పడుతోందని చెప్పారు. తెలంగాణలో చేపడుతున్న హరితహారం కార్యక్రమం దేశానికి ఆదర్శంగా నిలుస్తోందని అన్నారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని, ప్రకృతి పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కవిత, ఉప సర్పంచ్ విష్ణువర్ధన్ రెడ్డి, వార్డు సభ్యులు దుర్గయ్య, కృష్ణ, భుజాంగం, శ్రీను, మురళీ, వెంకటేశ్, ఆంజనేయులు, మాజీ నీటి సంఘం అధ్యక్షులు సిహెచ్. వెంకటేష్, ఏఎన్ఎంలు, ఎన్ఎంఆర్ యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## మన ఊరు మన బడితో పాఠశాలలకు మహర్దశ

**పటాన్ చెరు- విశాలభారతి** మన ఊరు మనబడితో ప్రభుత్వ పాఠశాలలకు మహర్దశ వచ్చిందని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. అమీన్ పూర్ మండలం బీరంగూడ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో 14 లక్షల 50 వేల రూపాయల మన ఊరు మనబడి పథకం నిధులతో పూర్తిచేసిన పలు అభివృద్ధి పనులను స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మన ఊరు మనబడి పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాలలో అత్యాధునిక మౌలిక వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలో మొదటి విడతలో 55 పాఠశాలలను ఎంపిక చేసి పనులు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. ప్రతి పాఠశాలలో ప్రధానంగా నీటి సౌకర్యంతో కూడిన టాయిలెట్లు, విద్యుదీకరణ, తాగునీటి సరఫరా, విద్యార్థులు, సిబ్బందికి సరిపడే ఫర్నిచర్, పాఠశాల మొత్తం పెయింటింగ్, గ్రీన్ చాక్ బోర్డులు, ప్రహరీ గోడలు, కిచెన్ షెడ్లు, శిథిలమైన గదుల స్థానంలో కొత్త క్లాస్ రూంలు, ఉన్నత పాఠశాలల్లో డైనింగ్ హాల్స్, డిజిటల్ తరగతి గదులు ఏర్పాటు చేయడం చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, వైస్ చైర్మన్ నరసింహ గౌడ్, మండల విద్యాధికారి రాథోడ్, ఆయా వార్డుల కౌన్సిలర్లు కోఆప్షన్ సభ్యులు సీనియర్ నాయకులు, విద్యాధికారులు, విద్యార్థులు సిబ్బంది పాల్గొన్నారు.



## గణేష్ గడ్డ సిద్ధి గణపతి హుండీ ఆదాయం రూ.14,16,665

**- అన్నదానం హుండీ ఆదాయం రూ.90,205**

**పటాన్ చెరు-విశాలభారతి** పటాన్ చెరు మండలం రుద్రారం గ్రామపంచాయతీ పరిధిలోని గణేష్ గడ్డలోని స్వయంభుగా వెలసిన సిద్ధి గణపతి ఆలయంలో సోమవారం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో హుండీ లెక్కింపు నిర్వహించారు. సిద్ధి గణపతి ఆలయానికి సంబంధించిన 66 రోజులు హుండీ ఆదాయం 14,16,665 (పద్నాలుగు లక్షల పదహారు వేల ఆరు వందల అరవై ఐదు రూపాయలు), అదేవిధంగా అన్నదానం హుండీ ఆదాయం రూ.90,205 (తొంబై వేల రెండు వందల ఐదు రూపాయలు) వచ్చిందని ఆలయ ఈఓ మోహన్ రెడ్డి తెలిపారు. హుండీ లెక్కింపు ఉమ్మడి మెదక్ జిల్లా దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ వి.శివరాజ్ సమక్షంలో కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హుండీలో వచ్చిన ఆదాయాన్ని దేవాలయం అభివృద్ధికి ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలను సమకూర్చున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది మల్లికార్జున్ రెడ్డి, ఈశ్వర్, అర్చకులు సంతోష్ శర్మ, సతీష్ శర్మ, అజయ్ శర్మ, జగదీశ్ స్వామి, తదితరులు పాల్గొన్నారు.



## ప్రకృతి పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలి

**- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**పటాన్ చెరు-విశాలభారతి** ప్రకృతి పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం పటాన్ చెరు పట్టణంలోని ఆల్విన్ కాలనీ, బ్లాక్ ఆఫీస్ ప్రాంగణంలో నిర్వహించిన హరితహారం కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మొక్కలు నాటారు. ఆల్విన్ కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన పార్కును ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ భవిష్యత్తు తరాలకు ఆరోగ్యకరమైన వాతావరణం, పచ్చదనం అందించాలన్న సమున్నత లక్ష్యంతో ముఖ్యమంత్రి కేసీఆర్ హరితహారం కార్యక్రమం ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసరాలతో పాటు ఖాళీ ప్రదేశాలలో మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, ఎంపీడీవో బన్సీలాల్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, పార్టీ నాయకులు, కార్యకర్తలు కాలనీవాసులు పాల్గొన్నారు.

## పవన్ కల్యాణ్.. కన్ఫ్యూజన్

- ఒక్కోరోజు ఒక్కోలా ప్రకటనలు
- తనను సీఎం చేయాలంటూ ఇటీవల పిలుపు
- తాజాగా పదవే తనకు పరమావది కాదంటూ వ్యాఖ్య

**విశాలభారతి, ఏపీ:** పవన్ కల్యాణ్ ఒక్కో సందర్భంలో ఒక్కోలా మాట్లాడుతున్నారు. పోనీ రాజకీయ నాయకులంతా ఇంతే కదా అనుకుంటే.. పవన్ మాటల మధ్య పెద్ద గ్యాప్ కూడా లేదు. ఈరోజు ఒకటి అంటే, రేపు ఇంకోటి అంటారు. అందుకే ఆయనకు నిలకడలేదని వైరి వర్గాలు తీవ్రంగా విమర్శిస్తుంటాయి. పదే పదే ఆ విమర్శలకు బలం చేకూర్చేలా పవన్ వ్యాఖ్యలు ఉంటుంటాయి. తాజాగా ఆయన అధికారం తన అంతిమ లక్ష్యం కాదంటూ మరో కన్ఫ్యూజన్ స్టేట్ మెంట్ ఇచ్చారు.రాజకీయ పార్టీ పెట్టిన వారు, ఎన్నికల్లో పోటీ చేస్తున్న వారికి అధికారమే పరమావధి. అధికారంకోసమే పార్టీ పెడతారు, ఎన్నికల్లో పోటీ చేస్తారు. లేదంటే ఏదైనా చారిటబుల్ ట్రస్ట్ పెట్టి ప్రజా సేవ చేస్తారు. మరి అధికారం పరమావధి కాదు, అది నా అంతిమ లక్ష్యం కాదంటున్న పవన్ అసలు రాజకీయ పార్టీ ఎందుకు పెట్టినట్టు..? పొత్తులు ఎందుకు, పోటీ ఎందుకు..?వారాహి యాత్రలో భాగంగా కాకినాడ జిల్లా ఏటిమొగ్గలో పర్యటించిన పవన్ మత్స్యకారుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో ఆయన అధికారం గురించి మరోసారి మాట్లాడారు. నిబద్ధతతో తాను జనసేన పార్టీ ప్రారంభించానన్నారు పవన్ కల్యాణ్. అధికారమే అంతిమ లక్ష్యం అనుకుంటే ఇంత కష్టపడాల్సిన పనిలేదన్నారు. తనకు ఉన్న సామర్థ్యానికి ఏదో ఒక పదవి పొంది ఉండొచ్చని, ఇంతమందితో ఇన్ని మాటలు పడాల్సిన అవసరం లేదన్నారు.

**చేతులెత్తి మొక్కుతా నన్ను గెలిపించండి..**

సీఎం జగన్ లాగా తాను అద్భుతాలు చేస్తానని చెప్పడం లేదని, బటన్ నొక్కితే డబ్బులు పడతాయని కూడా చెప్పనని అన్నారు పవన్. ఉప కులాల మధ్య ఐక్యత ఉండాలని, సరైన వ్యక్తులను మీరు నమ్మడం లేదని చెప్పారు. సరైన వ్యక్తులపై విశ్వాసం పెట్టండని సూచించారు. రెండు చేతులు ఎత్తి నమస్కరిస్తున్నా. వచ్చే ఎన్నికల్లో నన్ను గెలిపించండని అభ్యర్థిస్తున్నానంటూ ముక్తాయించారు పవన్.

**పరస్పర విరుద్ధ వ్యాఖ్యలు..**



ఓవైపు అధికారం నాకు పరమావధి కాదంటూనే, మరోవైపు చేతులెత్తి మొక్కుతాను నన్ను గెలిపించండి అంటూ పవన్ చేసిన వ్యాఖ్యలు కలకలం రేపుతున్నాయి. అసలు పవన్ కి క్లారిటీ లేదని మరోసారి వైసీపీ విరుచుకుపడుతోంది.

## పవన్ .. ఇది సినిమా కాదు

**- ఏపీ మంత్రి అంబటి రాంబాబువిమర్శలు**

**విశాలభారతి - ఏపీ :** 'పవన్ ఇదేమైనా సినిమా అనుకున్నావా? జాగ్రత్తగా మాట్లాడు. దిగజారి మాట్లాడే పవన్ రాజకీయాలకు అస్సలు పనికిరాడు. షూటింగ్ బ్రేక్స్‌లోనే పవన్ ఏపీకి వస్తారు. ఏపీలోనే ఉంటానని పవన్ చెప్పగలరా? దమ్ముంటే ఇవాళ్లి నుంచి పూర్తి స్థాయి రాజకీయాల్లో ఉంటానని చెప్పగలడా? పవన్‌ను ఓడించడానికి కుట్రలు చేయాల్సి న అవసరం ఉందా? ప్రాణహాని ఉందంటూ పవన్ సానుభూతి పొందే ప్రయత్నం చేస్తున్నారు. అంటూ ఏపీ మంత్రి అంబటి రాంబాబు ఫైర్ అయ్యారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడారు. పవన్‌కు ఎవరి మీద అనుమానం ఉందో కచ్చితంగా చెప్పి తీరాలి. నిజంగా ప్రాణహాని ఉంటే ప్రభుత్వానికి సాక్ష్యాధారాలు ఇవ్వాలి. ప్రాణహాని ఉంటే పోలీసులు కంప్లైంట్ ఎందుకు ఇవ్వలేదు. పవన్ ఓ పిరికి పంద. క్లారిటీలేని పార్టీ జనసేన. చంద్రబాబుకు వత్తాసు పలకడానికి పుట్టిందే జనసేన. జనసేనను ఉంచుతాడో, మూసేస్తాడే పవన్‌కే తెలీదు. చంద్రబాబును సీఎంగా చేయడమే పవన్ లక్ష్యం. పవన్ లక్ష్యం నెరవేరే అవకాశమే లేదు. ఆయన మాటలు నమ్మి యువత మోసపోవద్దు. పవన్ పిచ్చి చేష్టలకు తమ పిల్లలను బలిచేయవద్దని తల్లిదండ్రులకు మా విజ్ఞప్తి. 2009లో రాజకీయాల్లో ఉంటే జగన్‌ను సీఎం కానివచ్చేవాడిని కాదని పవన్ అంటున్నాడు. 2009లో ప్రజారాజ్యంలో పవన్ లేడా? శ్రీవాణి ట్రస్టు గురించి చంద్రబాబు, పవన్ మాట్లాడుతున్నాడు. శ్రీవాణి ట్రస్టులో ఒక్క పైసా కూడా అవినీతి జరిగే ప్రసక్తి లేదు. పవన్ చెప్పులు పొగొట్టుకున్నట్లు బట్టలు కూడా పొగొట్టుకుంటాడు. ద్వారంపూడిని కొడతాడంట.. పవన్ అంత మగాడివా? పవన్ రాజకీయం చేస్తున్నాడా? రౌడీయిజం చేస్తున్నారా?' అంటూ మంత్రి అంబటి రాంబాబు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు.



## మెరుగైన మౌలిక వసతులు కల్పిస్తున్నాం

**పటాన్ చెరు-విశాలభారతి :** ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పిస్తున్నామని మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి అన్నారు. అమీన్ పూర్ మున్సిపాలిటీ పరిధిలోని 24వ వార్డు మల్లికార్జున హిల్స్ లో సుమారు 50 లక్షల వ్యయంతో అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ పనులకు మున్సిపల్ వైస్ చైర్మన్ నందారం నరసింహా గౌడ్ తో కలిసి చైర్మన్ పాండురంగారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా పాండు రంగారెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మౌలిక సదుపాయాల కల్పనలో ప్రాధాన్యత ఇస్తున్నట్టు చెప్పారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంతో పాటు సమిష్టి కృషితో మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో తీసుకునివెళ్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు పద్మావతి గోపి, కృష్ణ, కో ఆప్షన్ సభ్యులు రాములు, మాజీ ఉపసర్పంచ్ చంద్రశేఖర్, బిఆర్ఎస్ నాయకులు, ఉపేందర్ రెడ్డి, రమేష్ గౌడ్, కొల్లూరు గోపాల్, దాస్, కాలనీ అధ్యక్షుడు నర్సింలు, ఉపాధ్యక్షుడు రాంబాబు, జనరల్ సెక్రెటరీ శ్రీకాంత్ రెడ్డి, జాయింట్ సెక్రటరీ రాజు, ట్రెజరీ శివ కుమార్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.



## వరి నాట్లు షురూ

**తొలకరి జల్లులు కురువకముందే మొదలైన అరుతడి పంటలు సాగు**

**ఆర్మూర్ - విశాలభారతి :** ఖరీఫ్ సీజన్ ప్రారంభమైన ఇప్పటివరకు వర్షాలు కురవడం లేదు అదే విధంగా అధిక ఉష్ణోగ్రతలు నమోదవుతున్నవి గత మూడు రోజుల నుండి వడగల్పులు వీస్తున్నవి ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనప్పటినుండి వర్షాలు సమృద్ధిగా కురిస్తే ఇప్పటివరకు సోయాబీన్ మొక్కజొన్న తదితర పంటలు సాగు చేయడం జరుగుతుండేది, మరియు పసుపును పండించే రైతులు ఇప్పటికే పసుపు పంటను విత్తి బిందు సేద్యం ద్వారా నీటి తడులను అందిస్తున్నారు . భూమిలో తేమశాతం లేకపోవడంతో ఆరుతడి పంటలను సాగు చేయడం వలన విత్తనాలు మొలకెత్తేశాతం తగ్గుతుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారునీటి సౌకర్యం ఉన్నవారు వరి నాట్లు వేస్తే ఇబ్బందులు ఏమి ఉండవు ఎందుకంటే వరికి ప్రధానంగా నీరు అవసరం కావున నాటిన 15 రోజులు నీటిని ఉంచవలెను

ఖరీఫ్ సీజన్లో వర్షా లు కురిస్తే ఇప్పటివరకు సోయా మొక్కజొన్న పసుపు వంటి పంటలు వేయడం అయిపోతుండే పంటలు వేసినప్పటికీ వర్షా లు కురకపోవడంతో నీటి తాడులు ఇవ్వడం కష్టంగా ఉంది, డ్రిప్పు ద్వారా తడులిస్తున్న గాని భూమి తొందరగా ఆరిపోతుంది

**జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల. ప్రసాద్**

### ఖరీఫ్ నాట్లు షురూ

నందిపేట్ మండలంలోని బజార్ కొత్తూర్ లో సోమవారం వరి నాట్లను షురూ చేశారు నీటి సదుపాయం కలిగి బోర్లు ఉన్న రైతులు వరి నాట్లు నాటడానికి సిద్ధమవుతున్నారు, వర్షా లు సమృద్ధిగా కురిస్తే ఇప్పటివరకు వరి నాట్లు ఊపందుకునేవి

**పిప్పర శ్రీనివాస్ రెడ్డి (బాద్గుణ) రైతు**

## హరిత తెలంగాణ

**పాలకుర్తి - విశాలభారతి :** జనగామ జిల్లా పాలకుర్తి మండల కేంద్రంలో రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగామంగళ్య ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో హరితోత్సవ కార్యక్రమంలో పాల్గొనిమొక్కలు నాటిన రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావుమంత్రి మాట్లాడుతూ" భవిష్యత్ తరాలకు ఆస్తులు పంచడం కన్నా స్వచ్ఛమై గాలిని, నివాస యోగ్యమైన ప్రకృతి పరిసరాలను అందిచాలనే గొప్ప సంకల్పమే హరిత హారానికి పునాదని చెప్పారు. ఇలా ఆలోచించడంతో పాటు ఆ దిశగా ప్రజలను ఒక సామాజిక కార్యక్రమంలో పెద్ద ఎత్తున బాగస్వామ్యం చేసిన ఘనత సీఎం కేసీఆర్ కే దక్కిందన్నారు. కెసిఆర్ తెలంగాణను పచ్చటి ఆకుపచ్చ తెలంగాణ గా నిలవడం అన్ని గ్రామాలలో పచ్చటి ప్రకృతి వనాలను పెంచుతూ

ఇలా ప్రపంచంలో అన్ని వసతులతో అభివృద్ధి చెందే అరుదైన ప్రదేశాల్లో తెలంగాణ ఒకటని చెప్పారు. రాష్ట్రంలో గ్రీన్ కవర్ 7.7 శాతం వృద్ధి చెందిందని ముఖ్యమంత్రి కేసీఆర్ దూరదృష్టితో ప్రవేశ పెట్టిన హరితహారంతోనే ఇది సాధ్యమైందని అన్నారు. సీఎం కేసీఆర్ వంటి నిజమైన పర్యావరణ వేత్త సమగ్ర, స్థిరమైన అభివృద్ధి గురించి ఆలోచిస్తామని వెల్లడించాడు. ప్రతి ప్రభుత్వం ఏం చేయాలో ప్రపంచానికి తెలంగాణ సగర్వంగా చాటి చెప్పిందని తెలిపారు. తెలంగాణ ఆచరిస్తుందని, దేశం అనుసరిస్తుందని ట్వీట్ చేశారు. హరితహారంలో బాగంగా రాష్ట్రంలో 14,864 నర్సరీలను, 19,472 పల్లె ప్రకృతి వనాలను ఏర్పాటు చేశామన్నారు. మొత్తం 13.44 లక్షల ఎకరాల్లో అడవులను పునరుద్ధరించామని ఇప్పటి వరకు 273 కోట్ల మొక్కలను నాటామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శివ లింగయ్య , జిల్లా జెడ్పి చైర్మన్ పాగాల సంపత్, అడిషనల్ కలెక్టర్ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, జడ్పిటిసి పుస్కురి శ్రీనివాసరావు, సర్పంచ్ వీరమనేని యాకంతరావు, జిల్లా కోఆప్షన్ సభ్యులు ఎండి మదర్, వ్యవసాయ కమిటీ చైర్మన్ ముస్కు రాంబాబు, మండల పార్టీ అధ్యక్షులు పసునూరి నవీన్ కుమార్, ప్రధాన కార్యదర్శి మాచర్ల ఎల్లయ్య, పార్టీ ముఖ్య నేతలు అన్ని శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.



## ఘనంగా తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలు

**మహబూబాబాద్ - విశాల భారతి :** తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేడు తెలంగాణ కు హరిత హారం దినోత్సవం సందర్భంగా మహబూబాబాద్ పట్టణంలోని మోడల్ స్కూల్ లో జరిగిన కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటిన మహబూబాబాద్ శాసనభ్యులు బానోత్ శంకర్ నాయక్ ఈ కార్యక్రమంలోమున్సిపల్ వైస్ చైర్మన్ ఎం.డి ఫరీద్, మున్సిపల్ కమిషనర్ ప్రసన్న రాణి, యాళ్ల మురళీధర్ రెడ్డి, బూర్ల ప్రభాకర్, శేష రెడ్డి, మెప్మా, ఆర్.పి, భారాస నాయకులు తదితరులు పాల్గొన్నారు.





## కెమెరామెన్‌గా శ్రీలీల.. ట్రెండింగ్‌లో ఫొటోలు

ప్రస్తుతం టాలీవుడ్‌లో టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా నిలుస్తున్న భామ ఎవరైనా ఉన్నారా..? అంటే ఒక్క క్షణం కూడా ఆలోచించకుండా చెప్పే పేరు పెండ్లి సందణ ఫేం శ్రీలీల. ప్రస్తుతం బ్యాక్ టు బ్యాక్ భారీ ప్రాజెక్టుల్లో నటిస్తూ.. బిజీయెస్ట్ హీరోయిన్‌గా మారిపోయింది. ఇరగదీసే డ్యాన్స్, అదరగొట్టే అభినయంతో అందరినీ కట్టిపడేసే ఈ బ్యూటీ తాజాగా తనలోని కెమెరామెన్ యాంగిల్‌ను బయటకు తెచ్చింది. నైట్ వేర్‌లో ఉన్న శ్రీలీల చేతిలో కెమెరా పట్టుకొని.. కెమెరామెన్‌గా మారిపోయి ఫొటోలు తీస్తున్న స్టిల్స్ ఇప్పుడు నెట్టింట ట్రెండింగ్ అవుతున్నాయి.

చాలా మంది దగ్గర నా ఫొటో ఉంది. కొద్ది మంది మాత్రమే ఈ ఫొటోను అందుకుంటారు.. అంటూ ఫొటోలకు క్యాప్షన్ ఇచ్చింది శ్రీలీల. ఇంతకీ ఈ బ్యూటీ ఎవరినీ కెమెరాలో బంధిస్తుందనేది మాత్రం సస్పెన్స్ లో పెట్టింది. శ్రీలీల ఖాతాలో ఉస్తాద్ భగత్ సింగ్, భగవంత్ కేసరి, గుంటూరు కారం, Rapo20, నితిన్ 32, VD12 ప్రాజెక్టులున్నాయి. ఇప్పటికే ఉస్తాద్ భగత్ సింగ్ నుంచి శ్రీలీల లుక్ విడుదల చేశారు. ఉస్తాద్‌తో శ్రీలీల డిస్కషన్ మూడ్‌లో ఉన్న స్టిల్ సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది.







## ప్రభాస్ ఫ్యాన్స్ కు గుడ్‌న్యూస్.. సలార్ టీజర్‌కు టైం ఫిక్స్

పాన్ ఇండియా స్టార్ హీరో ప్రభాస్ నటిస్తున్న యాక్షన్ థ్రిల్లర్ జోనర్ ప్రాజెక్ట్ సలార్. కేజీఎఫ్ ఫేం ప్రశాంత్ నీల్ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రంలో శృతిహాసన్ ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. మాలీవుడ్ స్టార్ హీరో పృథ్విరాజ్ సుకుమారన్ కీ రోల్ పోషిస్తున్నాడు. ప్రస్తుతం షూటింగ్ దశలో ఉన్న సలార్ గురించి అభిమానుల్లో జోష్ నింపే ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ బయటకు వచ్చింది. ఫ్యాన్స్ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తోన్న టీజర్ లాంఛ్‌కు టైం ఫిక్సయినట్టు సమాచారం. సలార్ టీజర్/ఫస్ట్ గ్లింప్స్ ను ఈ నెల చివరలో లేదా జులై మొదటివారంలో విడుదల చేసేందుకు రెడీ అవుతున్నట్టు సమాచారం. మోస్ట్ అవెయిటెడ్ కాంబోలో వస్తున్న సలార్ నుంచి రాబోతున్న టీజర్ ఎలా ఉండబోతుందోనని ఎక్జయిటింగ్‌కు లోనవుతున్నారు మూవీ లవర్స్. 2023 సెప్టెంబర్ 28న సలార్ విడుదల కానుంది. సలార్ రెండు పార్టులుగా రాబోతుండగా.. సీక్వెల్ ప్రాజెక్ట్ ఎప్పుడు ప్రేక్షకుల ముందుకు వస్తుందనేది తెలియాల్సి ఉంది. హొంబ్యానర్ హొంబలే ఫిలిమ్స్ పై విజయ్ కిరగందూర్ సలార్ ను తెరకెక్కిస్తున్నారు. ప్రభాస్ నటించిన ఆదిపురుష్ జూన్ 16న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదల కాగా.. మంచి వసూళ్లు రాబడుతోంది. ప్రభాస్ దీంతోపాటు నాగ్ అశ్విన్ డైరెక్షన్ లో ప్రాజెక్ట్ %ఖ%, మారుతి డైరెక్షన్‌లో రాజా డీలక్స్ చిత్రాల్లో నటిస్తున్నాడు. ఈ రెండు ప్రాజెక్టులు కూడా షూటింగ్ దశలో ఉన్నాయి.

## బీచ్‌లో అనిఖా సురేంద్రన్ షికారు.. ఎక్కడికెళ్లిందో తెలుసా..?

ది ఘోస్ట్ సినిమాలో కీలక పాత్రలో మెరిసింది అనిఖా సురేంద్రన్. ఆ తర్వాత బుట్టబొమ్మ సినిమాతో హీరోయి-న్‌గా తెలుగు ప్రేక్షకులను పలుకరించింది. ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మిక్స్‌డ్ టాక్ తెచ్చుకుంది. తెలుగుదనం ఉట్టిపడేలా కనిపించే ఈ భామ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టిందంటే.. క్రేజ్ మామూలుగా ఉండదు. ప్రొఫెషనల్ కమిట్‌మెంట్స్‌తో బిజీగా ఉండే ఈ భామ వెకేషన్ టూర్ ప్లాన్ చేసింది.

ఇంతకీ అనిఖా సురేంద్రన్ ఎక్కడికెళ్లిందనుకుంటున్నారా..? పాపులర్ టూరిజం డెస్టినేషన్ స్పాట్ మాల్దీవులు. ఎక్కువగా సంప్రదాయ వస్త్రధారణలో మెస్మరైజ్ ఈ భామ తాజాగా తనలోని ట్రెండీ స్టైల్‌ను అందరికి పరిచయం చేస్తూ.. టాక్ ఆఫ్ ది టౌన్‌గా నిలుస్తోంది. గ్రే టాప్, బ్లాక్ షార్ట్స్, గాగుల్స్ పెట్టుకున్న అనిఖా సురేంద్రన్ చేతిలో కొబ్బరిబోండా పట్టుకొని బీచ్‌లో చిట్ అవుట్ అవుతున్న లుక్స్ ఇప్పుడు నెట్టింట ట్రెండింగ్ అవుతున్నాయి.

అనిఖా సురేంద్రన్ మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ నటిస్తోన్న కింగ్ ఆఫ్ కోటలో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. దీంతోపాటు తమిళంలో రెండు సినిమాలు చేస్తోంది.



## గెట్ రెడీ.. కమల్‌హాసన్ ఇండియన్ 2 షూటింగ్ తాజా అప్‌డేట్

యూనివర్సల్ హీరో కమల్‌హాసన్ టైటిల్ రోల్‌లో నటిస్తున్న తాజా ప్రాజెక్ట్ ఇండియన్ 2. శంకర్ డైరెక్ట్ చేస్తున్నాడు. కాజల్ అగర్వాల్ ఫీ మేల్ లీడ్ రోల్ పోషిస్తోంది. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన నయా ఇంట్రెస్టింగ్ అప్‌డేట్ బయటకు వచ్చింది. ఇండియన్ 2 షూటింగ్ ఈ నెల చివరికల్లా పూర్తి కానుంది. ఈ చిత్రాన్ని 2024 సంక్రాంతి కానుకగా విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు మేకర్స్. కోలీవుడ్ నుంచి మరో బెంచ్ మార్క్ సినిమా లోడింగ్.. అంటూ బయటకు వచ్చిన అప్‌డేట్ ఇప్పుడు ఇండస్ట్రీ సర్కిల్‌లో రౌండప్ చేస్తోంది. ఇప్పటికే శంకర్ టీం ఇండియన్ 2 షూటింగ్‌లో భాగంగా చెన్నై , లాస్ ఏంజెల్స్, తైవాన్, సౌతాఫ్రికా ప్రాంతాల్లో కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. ఆయా లొకేషన్లలో సాంగ్స్‌తోపాటు ఇంటెన్స్ యాక్షన్ సీక్వెన్స్ ను షూట్ చేసినట్టు ఇన్‌సైడ్ టాక్. పాన్ ఇండియా బ్యాక్ డ్రాప్ కథాంశంతో వస్తున్న ఈ చిత్రంలో బాబీ సింహా, సిద్దార్థ్, రకుల్ ప్రీత్ సింగ్, ప్రియా భవానీ శంకర్, సముద్రఖని ఇతర కీలక పాత్రలు పోషిస్తున్నారు. ఇండియన్ 2లో టాలెంటెడ్ యాక్టర్ ఎస్‌జే సూర్య విలన్‌గా నటిస్తున్నాడు. లైకా ప్రొడక్షన్స్ -రెడ్ జియాంట్ మూవీస్ పై ఉదయనిధి స్టాలిన్-సుభాస్కరన్ ఇండియన్ 2 చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ మూవీకి అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు. ఇప్పటికే విడుదలైన ఇండియన్ 2 ఫస్ట్ లుక్ పోస్టర్ సినిమాపై క్యూరియాసిటీ పెంచడమే కాకుండా సూపర్ బజ్ క్రియేట్ చేస్తున్నాయి. కమల్ హాసన్ దీంతోపాటు మణిరత్నం దర్శకత్వంలో **KH234**వ ప్రాజెక్ట్‌కు కూడా గ్రీన్ సిగ్నల్ ఇచ్చాడు. ఇండియన్ 2 పూర్తయ్యాక ఈ సినిమాను సెట్స్‌పైకి తీసుకెళ్లబోతున్నాడు. మరోవైపు **KH233** ప్రాజెక్ట్‌ను హెచ్ వినోథ్ డైరెక్షన్‌లో చేయబోతున్నాడు. హోం బ్యానర్ రాజ్ కమల్ ఫిలిం ఇంటర్నేషనల్ బ్యానర్‌పై ఈ సినిమా తెరకెక్కించనున్నాడు.



Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No - APTEL/2010/32877.